కరువు ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తాం

కరీంనగర్,జూన్ 1: కరువు ప్రాంతాలైన మానకొండుర్, హుస్నాబాద్ నియోజవర్గాలను గోదావరి జలాలతో సస్యశ్యాలం చేస్తామని ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు.

తిమ్మాపూర్ మండలంమొగిలిపాలెం, పర్లపల్లి గ్రామాల్లో నూతన సాగునీటి కాలువల నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఈటల మాట్లాడుతూ తెలంగాణలో కోటి ఎకరాలకు సాగు నీరు అందించేందుకు సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. రెండు నెలల్లో కాల్వల పనులు పూర్తి చేసి సాగు నీరు అందిస్తామని తెలిపారు. మంత్రి వెంట ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, వొడితెల సతీష్ కుమార్, జడ్పీ చైర్ పర్సన్ విజయ, సుడా చైర్మెన్ జీవీఆర్ ఉన్నారు.

నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 2-6-2020 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-201 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి:26 సంచిక: 264 పేజీలు: 4 వెల: రూ.1/-

వ్యవసాయాన్ని వండగ చేసిన ఘనత సిఎం కేసీఆర్‌దే

రుణమాఫీ కింది రూ.1,200 కోట్లు మంజూరు
రైతుబంధును ఆపేదే లేదన్న మంత్రి హరీష్ రావు

హైదరాబాద్,జూన్1(ఆర్ఎన్ఎ): తెలంగాణ ఏర్పడ్డ తరవాత అనేక కీలకమైన నిర్ణయాలు తీసుకుని వాటిని అమలు చేయడం వల్ల కోటి ఎకరాల మాగాణం ..తెలంగాణ అన్న దిశగా సాగుతున్నామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు.ఎన్ఇన ఒడిదుడుకులు ఉన్నా అర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నా తాజాగా రాష్ట్రంలోని రైతులకు రూ. 25 వేల రుణమాఫీ తక్షణమే చేయడానికి ప్రభుత్వం రూ.1,200 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. కరోనా కష్ట కాలంలో ఇదో అతిపెద్ద నిర్ణయమని చెప్పారు. రుణమాఫీకి సంబంధించిన డబ్బు వెంటనే రైతుల ఖాతాలో జమయ్యేలా చూడాలని జిల్లా అధికారులను ఆదేశించామని చెప్పారు. ఈ సారి రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి వచ్చిందని, అందుకు తగ్గట్టుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. భూమి ఉన్న ప్రతి ఒక్క రైతుకు రైతుబంధు పథకం కింద పంట పెట్టుబడి అందుతుంది. భూములకు సంబంధించి ఏవైనా ఇబ్బందులుండి ఇప్పుడు పంట పెట్టుబడి రాని రైతుల సమస్యలనుపరిష్కరించి, వారికి కూడా పంట పెట్టుబడి అందించామని అన్నారు. రైతులకు పంట పెట్టుబడి ఇచ్చే ఈ రైతుబంధు పథకం ఇక నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు. నియంత్రిత వ్యవసాయంతో దీనిని ఎగవేస్తామని విపక్షాలు చేస్తున్న ప్రచారంలో విశ్వసనీయత లేదన్నారు. ఏదో ఒక విషయాన్ఇన తెరపైకి తెచ్చి రాజకీయ లబ్ది కోసం ప్రచారం చేస్తున్నారని అన్నారు. రైతుబంధు పథకంలో భాగంగా ప్రతి ఒక్కరికీ సాయం అందుతోందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయం అంటే గిట్టుబాటుకానిదిగా, దండగదిగా ఉండేదని, తెలంగాణ ప్రభుత్వం వచ్చాక వ్యవసాయాన్ని వండగగా మార్చేందుకు సిఎం కేసిఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని మంత్రి అన్నారు. ఇప్పుడు రైతు పంట పెట్టుబడి కోసం ఎవరివైపు చూడకుండా ఉండేందుకు ఎకరానికి 5000 చొప్పున ఏటా 10000 రూపాయల ఆర్థిక సాయం చేస్తున్నారని చెప్పారు. దేశంలో ఇంత వరకు రైతుకు పంట పెట్టుబడి ఇచ్చిన ప్రభుత్వంగానీ, నాయకులుగానీ లేరన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన ఈ పంట పెట్టుబడి పథకంవైపు దేశం మొత్తం చూస్తోందన్నారు. వ్యవసాయానికి కనీసం రెండు గంటలు కూడా కరెంటు రాని పరిస్థితిని మార్చి 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నారని, ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచుతున్నారని, కోటి ఎకరాలను మాగాణాగా మార్చేందుకు సాగునీటి ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన నిర్మిస్తున్నారని అన్నారు. రైతులకే కాకుండా పేదింట్లో ఆడపిల్ల పెళ్లి తల్లిదండ్రులకు భారం కావద్దని మొదట్లో 51వేల రూపాయలు ఇచ్చారని, అది సరిపోదని ఇప్పుడు లక్షా 116 రూపాయలను ఇస్తున్నారన్నారు. పేదింట్లో ఆడపిల్ల గర్భం దాల్చితే ప్రసవం అయ్యే వరకు పని చేయాల్సి వస్తుందని గుర్తించిన సిఎం కేసిఆర్ ఇక అలాంటి పరిస్థితి ఉండొద్దని ప్రసవానికి మూడు నెలల ముందు, ప్రసవం తర్వాత మూడు నెలల వరకు నెలకు 2000 రూపాయల చొప్పున ఆరు నెలల పాటు 12వేల రూపాయలు, ఆడపిల్ల పుడితే అదనంగా 1000 రూపాయలు కలిపి 13వేల రూపాయలు అందిస్తున్నారని చెప్పారు. అంతే కాకుండా తల్లిబిడ్డలను అమ్మఒడి వాహనంలో ఇంటి దగ్గర దించుతున్న ప్రభుత్వం దేశంలో తెలంగాణ ప్రభుత్వం ఒక్కటేనని అన్నారు. ఇంతటి మంచి పథకాలు అమలు చేస్తున్న సిఎం కేసిఆర్ ను నిండు మనసుతో దీవించాలని కోరారు.

దేశానికి నాయకత్వం అందించే సత్తా కేసీఆర్‌కు ఉంది

తెలంగాణలో స్పష్టంగా కనిపిస్తున్న అభివృద్ధి
24 గంటల కరెంట్ ఓ చారిత్రక విజయం
ఆరేళ్ల ప్రస్తానంపై మాజీ కేంద్రమంత్రి వేణుగోపాలాచారి

హైదరాబాద్,జూన్1(ఆర్ఎన్ఎ): తెలంగాణ ఏర్పడ్డ తరవాత గత ఆరేళ్ల కాలం పరిశీలిస్తే సిఎం కెసిఆర్ కీలక నిర్ణయాలు తీసుకుని ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారనే చెప్పాలని కేంద్రమాజీమంత్రి టిఆర్ఎస్ నేత డాక్టర్ వేణుగోపాలాచారి అన్నారు. ఎందుకంటే తెలంగాణ ఏర్పడ్డ తరవాత ఈ ఆరేళ్లలో ఏం జరిగిందన్నదే ముఖ్యం అన్నారు. ఇక్కడ మాన నాయకత్వం తీసుకున్న చర్యలు దేశానికి దిక్సూచిగా మారనున్నాయని అన్నారు. దేశానికి పటిష్టమైననాయకత్వం అందించే సత్తా మన నాయకడుఉ కెసిఆర్÷–కు ఉందన్నారు. అది త్వరలోనే సాకారం కానుందన్నారు. ప్రధానంగా విద్యుత్ సమస్యను అధిగమించామని అన్నారు. కరెంట్ వెతలతో నానా కష్టాలు పడ్డ సామాన్యులకు, రైతులకు,పారిశ్రామికవేత్తలకు కరెంట్ లేదు..రాదు అన్న ఆలోచన లేకుండా చేసిన ఘనత తెలంగాణ సిఎంకెసిఆర్‌దేనని అన్నారు. తెలంగాణ కలను సాకారం చేసిన వ్యక్తిగా ధీరోదాత్త నాయకుడిగా చరిత్రలో చిరస్థాయిగా కెసిఆర్ నిలిచిపోతారని, అందుకు ఆయన చేపట్టిన పథకాలు, పనులే నిదర్శనమని అన్నారు. చేపట్టిన పనిని చివరి వరకు వదలకుండా చేసే మొండి ధైర్యం కెసిఆర్‌దన్నారు. తెలంగాణ వస్తే ఏమొస్తదన్న వారికి విద్యుత్ రంగంలో కనిపిస్తున్న పనులు కనువిప్పు కావాలన్నారు. తెలంగాణను మార్చే గుండె ధైర్యం మాత్రం కెసిఆర్‌కు బోలెడంత ఉందన్నారు.ఒక్కో మెట్టు ఎక్కుతూ ఒక్కో హామీని సాకారం చేసే దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు. కాలేశ్వరం నుంచి గోదావరి నీరు ఎత్తయిన కొండ పోచమ్మను తాకడమే ఓ అద్భుత ప్రతిభ అని అన్నారు. దీనికి కరెంట్ ఎంత ఖర్చవుతున్నా నీరు రావడమన్నదే ముఖ్యమన్నారు. ప్రస్తుతం అమలవుతున్న వాటిలో మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ముఖ్యమైనవి. ఇకపోతే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో కూడా తెలంగాణ ఓ వెలుగు వెలుగనుంది. దేశానికి ఈ పథకం ఆదర్శం కాబోతున్నదని అన్నారు. కనిపిస్తున్న అభివృద్ధిని తక్కువ చేసి, లేనిపోని భ్రమలు కల్పిస్తే ప్రతిపక్షాలను ప్రజలు ఎలా నమ్ముతారని అన్నారు. తెలంగాణ పురోగమనంలో కీలక అడుగులు పడ్డాయి. ప్రధానంగా జిల్లాల విభజన, కొత్త జిల్లాల ఏర్పాటు చారిత్రక ఘట్టంగా పేర్కొనాలని,. పాలనా వికేంద్రీకరణలో ఇదో మైలురాయన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక ఇంతటి కీలక నిర్ణయాలు తీసుకున్న దాఖలాలు లేవు. 10 జిల్లాలు ఉన్న తెలంగాణను పాలనా వికేంద్రీకరణలో భాగంగా 33 జిల్లాలో చేశారు. దేశంలో ఇంతటి అరుదైన నిర్ణయం తెలంగాణలో మాత్రమే జరిగింది. తన దత్తత గ్రామాలైన ఎర్రవల్లి, నర్సన్నపేటల రూపు రేఖలను మార్చి పేదల ఇళ్లకు కొత్త అర్థం చెప్పారు. చెప్పడమే కాదు చేసి చూపారు. పేదలు కూడా గౌరవంగా బతికేలా చేశారు. రెండు పడకగదుల ఇళ్లు ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మందిలో కొత్త ఆశలు చిగురింపజేశాయి. తమకూ అటువంటి ఇళ్లు రాబోతున్నయన్న ఆనందంలో ఉన్నారు. రానున్న ఏడాదిలో ఈ కలను సాకారం చేస్తామన్న హామీ ఇప్పుడు పేదల్లో కలిగిందన్నారు. అన్ని నియోజకవర్గాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం శరవేగంగా సాగుతున్నాయి. సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణలో గతంలో మునుపెన్నడూ జరగని పనులు జరిగాయని చెప్పుకోవాలన్నారు. ఇంటింటికీ స్వచ్ఛమైన మంచినీటిని అందజేసే మిషన్ భగీరథ, చెరువులను పునరుద్ధరించి వాటిలో పుష్కలంగా నీళ్లు ఉండేటట్టు చూసే మిషన్ కాకతీయ, రెండు పడక గదుల ఇళ్లు, ఆసరా పథకం కింద పెన్షన్లు అందజేత వంటి వినూత్న కార్యక్రమాలను ప్రభుత్వం సమర్థంగా చేపట్టిందని అన్నారు. . కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ లాంటివి పేదలకు వరంగా నిలిచాయి. తెలంగాణలో ఆరేళ్లో అద్భుతాలు సాధించిందని, దేశానికి సమర్థ నాయకత్వాన్ని కూడా తెలంగాణ ఇవ్వనుందన్నారు. రానున్న రోజుల్లో ఈ సంకల్పం కూడా నెరవేరనుందన్నారు.

చరిత్రలో నేటినిజం

కం॥ వదనమ్మున నగల తళతళా
పదములతో వన్నె తెచ్చు పైదుస్సమలూ
మదిలోరత్నముగ వెలుగు
సదమల సరళి 'తమిళ సమ సౌందర రాజన్' !!

-రాధశ్రీ

సెల్: 9494481210

(జూన్ 2 తమిళిసై సౌందరరాజన్ జననం)

చైనా దూకుడుతో ఆర్మీ అలర్ట్
లద్దాఖ్ సరిహద్దులకు సైన్యం తరలింపు

శ్రీనగర్,జూన్1(ఆర్ఎన్ఎ): చైనాతో లడాఖ్ సరిహద్దు వద్ద ఉద్రిక్తత నెలకొన్న నేపథ్యంలో మన సైనికి బలగాలు కూడా సిరహద్దులకు తరలుతున్నాయి. ఇక్కడ ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతతో ప్రతిష్టంభన 26వ రోజుకు చేరుకున్నది. ఈ నేపథ్యంలో భారత సైన్యం ఆ ప్రాంతంలో బలగాలను మోహరిస్తున్నట్లు తెలుస్తోంది. గాల్వన్ వ్యాలీ వైపు సైనికులు, మెషీన్లు వెళ్తున్నాయి. కశ్మీర్ నుంచి లడాఖ్ వైపు దళాలను కదిలిస్తున్నట్లు సమాచారం అందుతోంది. నియంత్రణ రేఖ నుంచి వాస్తవాధీన రేఖ వైపు దళాలు ముందుకు సాగుతున్నట్లు ఓ సీనియర్ అధికారి తెలిపారు. చైనాకు చెందిన పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ దళాలపై వత్తిడి తెచ్చేందుకు భారత్ తన బలగాలను లడాఖ్‌కు పంపిస్తున్నట్లు తెలుస్తోంది. రోడ్డు, విమాన మార్గాల ద్వారా బలగాల తరలింపు జరుగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. లడాఖ్ సమీపంలో ఉన్న దర్బుక్ గ్రామం వద్ద ప్రస్తుతం భారత, చైనా దళాలు ఎదరెదురుపడుతున్నాయి. అయితే ఆ ప్రాంతంలో ప్రతి రోజు 80 నుంచి 90 ట్రక్కుల వరకు వెళ్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. భారీ కాన్వాయ్‌ల ద్వారా ఆర్మీ, సివిల్ వాహనాలు, ఆయుధాలు వెళుస్నట్లు తెలుస్తోంది. బహుశా వింటర్ స్టాకింగ్ కోసం సైనిక తరలింపు జరుగుతున్నట్లు లెఫ్టినెంట్ జనరల్ ఎస్ఎల్ నర్సింహాన్ అభిప్రాయపడ్డారు. వాస్తవానికి రెండు దేశాల మధ్య మేజర్ జనరల్ స్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. మే 22వ తేదీన తొలి రౌండ్ చర్చలు జరిగాయి. కానీ ఆ చర్చలు ఫలప్రదం కానట్లు తెలుస్తోంది. చైనా మాత్రం తన సైనిక చర్యను కొనసాగిస్తున్నది. లడాఖ్ సరిహద్దు వద్ద టైప్ 15 ట్యాంకులు, జెడ్–20 హెలికాప్టర్లు, జీజే–2 డ్రోన్లను చైనా మోహరిస్తున్నట్లు గ్లోబల్ టైమ్స్ తన కథనంలో పేర్కొన్నది.

ఆలయాలపై త్వరలోనే నిర్ణయం
భక్తులు భౌతిక దూరం పాటించేలా చర్యలు

హైదరాబాద్,జూన్1(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో లాక్‌డౌన్ నిబంధనలకు కొన్ని సడలింపులు ఇచ్చి, బస్సులు నడుపుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఆదాయం లేక ఇబ్బంది పడుతున్నదేవాలయాలను ఆదుకునేందుకు ఎండోమెంట్ అధికారులు చొరవ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. నాలుగో దశ లాక్‌డౌన్ పూర్తి కానున్న నేపథ్యంలో జూన్‌లో ఆలయాల్లోకి భక్తులకు ప్రవేశం కల్పించే అవకాశం, ఈ మేరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దృష్టి సారించినట్లు సమాచారం. కరోనా ప్రభావం మనుషులతో పాటు దేవుళ్లకూ తాకింది. గత రెండు నెలలుగా ఆలయాల్లోకి భక్తులను అనుమతించడం లేదు. దీంతో వారు తీవ్ర ఆవేదన చెందు తున్నారు. ఆన్‌లైన్‌లో ఆర్జిత సేవలకు అవకాశం కల్పించినా.. కనులారా భగవంతుడిని చూడకుండా పూజలు చేస్తే ఫలితం ఏంటని వాపోతున్నారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ఆలయాల్లో పాటించాల్సిన విధి,విధానాలపై కార్యాచ ్రణ రూపొందిస్తున్నారు. పూజలకు అవకాశమిస్తే అధిక సంఖ్యలో భక్తులు

రావడంతో పాటు ఎక్కువ సమయం ఒకేచోట ఉంటారని, తద్వారా భౌతిక దూరం పాటించడం సాధ్యం కాదని యోచిస్తున్నారు. అందుకే దైవ దర్శన భాగ్యం మాత్రమే కల్పించాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా ఆలయాల్లో కూడా దర్శనాలకు అనుమతిని ఇవ్వనున్నారు. ప్రతి ఆయలంలోనూ భక్తులు ప్రతిఒక్కరూ శానిటైజర్ టన్నెల్ ద్వారా ఆలయం లోపలకి వచ్చేలా అధికారులు ఏర్పాట్లు చేయనున్నారు. భౌతికదూరం పాటించేలా చర్యలు తీసుకోనున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మార్గదర్శకాలను జారీ చేసేందుకు కసరత్తు చేస్తున్నారు.

మధ్య సీటు ఖాళీగా ఉంచాల్సిందే
విమానయాన సంస్థలకు డీజీసీఏ ఆదేశాలు

న్యూఢిల్లీ,జూన్1(ఆర్ఎన్ఎ): సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విమానాల్లో మధ్య సీట్లను ఖాళీగా ఉంచాలంటూ విమానయాన సంస్థలకు డీజీసీఏ ఆదేశాలు జారీ చేసింది. మధ్య సీట్లను ఖాళీగా ఉంచితే, టికెట్ ధరలను నియంత్రించడం కష్టం అవుతుందని గతంలో కేంద్ర ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. అయితే ఒకవేళ మిడిల్ సీట్లను ప్రయాణికులకు కేటాయిస్తే, ఆ సీట్లలో కూర్చున్నవారు ప్రొటెక్టివ్ ఈక్విప్మెంట్ ధరించాలని డీజీసీఏ పేర్కొన్నది. ఒకే కుటుంబానికి చెందిన వారు ముగ్గురు ఉంటే, వారు వరుసగా కూర్చుకునేందుకు డీజీసీఏ అవకాశం కల్పించింది. మే 25వ తేదీన దేశీయ విమాన సర్వీసులు ప్రారంభం అయ్యాయి. కానీ అంతర్జాతీయ విమానాలు మాత్రం ఇంకా ప్రారంభం కాలేదు. సోషల్ డిస్టాన్సింగ్ నిబంధనలకు అనుకూలంగా మిడిల్ సీట్లను ఖాళీగా ఉంచాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిన విషయం తెలిసిందే. నిబందనలు ఖరారు చేశాక విమానాల రాకపోకలపై క్లారిటీ రానుంది. కరోనా నేపథ్యంలో భౌతిక దూరం పాటించేలా విమానాలు నడపాలని సూచించింది.

లాక్‌డౌన్ సడలింపులతో మరింత అప్రమత్తత

ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాల్సిందే
కార్యాలయాల్లో మరింత జాగరూకతతో విధుల నిర్వహణ
లేకుంటే కరోనా మన ఇళ్లల్లో తిష్టవేయడం ఖాయం
హెచ్చరిస్తున్న వైద్య నిపుణులు

హైదరాబాద్,జూన్1(ఆర్ఎన్ఎ): తెలంగాణలోనూ లాక్‌డౌన్ సడలింపులు ఇచ్చారు. దాదాపుగా ఇప్పుడు పూర్తి స్వేచ్ఛ కల్పించారు. ప్రజలంతా రోడ్డెక్కుతున్నారు. ఎవరి డ్యూటీల్లో వారు చేరుతున్నారు. పేరుకే 30 వరకు లాక్‌డౌన్. ఇక జాగ్రత్తలు పాటించకుంటే కరోనా మన నట్టింట్లో తిష్ట వేయడం ఖాయం. ప్రజలంతా ఎవరికి వారు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. ఇన్నాళ్లుగా అలవాటు చేసుకున్న వ్యక్తిగత పరిశుభ్రత ఇక మనజీవితంలో నిరంరం కావాలి. మాస్కులు కట్టుకోవడం, చేతులను శానిటైజ్ చేసుకోవడం, భౌతిక దూరం పాటించడం అన్నది ప్రధానమని గుర్తించాలి. లాక్‌డౌన్ సడలింపుల నేపథ్యంలో ఎవరికివారు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవడం ద్వారానే కరోనాకు దూరంగా ఉండగలుగుతారని వైద్య విభాగాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా కార్యాలయాలు, వ్యాపార కేంద్రాలు, పని ప్రదేశాల్లో మరింత అప్రమత్తం కావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అధికారులు చెప్తున్నారు. అందులో భాగంగానే కార్యాలయాల్లో ప్రత్యేక విధానాలను అవలంబించాలని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ పలు సూచనలు చేసింది. కార్యాలయానికి వచ్చే ప్రతి ఉద్యోగి జ్వరాన్ని తప్పనిసరిగా పరీక్షించాలి. జ్వరం, దగ్గు, జలుబు వంటి ఉంటే అవి తగ్గే వరకు ఇంట్లోనే విశ్రాంతి తీసుకోవాలని చెప్పాలి. పని ప్రదేశంలో గాలి, వెలుతురు బాగా ఉండేలా ఏర్పాట్లుండాలి. శానిటైజర్ అందుబాటులో ఉండాలి. రోజుకు 3 నుంచి 4 సార్లు సోడియం హైపోక్లోరైట్‌తో టేబుళ్లు, డోర్ హ్యాండిల్స్, హ్యాండ్ రేలింగ్, నల్లాలు వంటివి శుభ్రం చేయాలి. ఎవరైనా సిబ్బందిలో కరోనా లక్షణాలు కనిపించినా లేదా నిర్ధారణ పరీక్షల్లో పాజిటివ్ అని తేలినా మొత్తం ప్రాంగణాన్ని డిస్ ఇన్ఫెక్ట్ ద్రావణంతో శుభ్రం చేయాలి. కరోనాపై ఉద్యోగులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచిస్తూ కార్యాలయంలోని ముఖ్యమైన ప్రదేశాల్లో ఏర్పాటుచేయాలి. వైరస్ సోకకుండా జాగ్రత్త చర్యలు అమలయ్యేలా కార్యాలయంలో నోడల్ అధికారిని నియమించాలి.కార్యాలయాలకు వచ్చే ఉద్యోగులు వ్యక్తిగతంగా జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించాలి. పేపర్లు, ఫైళ్లు, నగదు వంటివి తాకిన ప్రతిసారి చేతులను శుభ్రం చేసుకోవాలి. తోటి ఉద్యోగులకు 3 నుంచి 5 అడుగుల దూరం ఉండాలి. తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు దస్తీ లేదా టిష్యూను అడ్డు పెట్టుకోవాలి. మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్స్, కంప్యూటర్ కీబోర్డు, మౌస్ వంటివి ప్రతి 8 గంటల్లో రెండుసార్లు శానిటైజర్‌తో శుభ్రంచేయాలి. రోగనిరోధకశక్తి పెరిగే పోషకాహారాన్ని తీసుకోవాలి. వ్యాయామం చేయాలి. లిఫ్ట్‌లను సాధ్యమైనంత వరకు ఉపయోగించొద్దు.

లిఫ్ట్‌కు ఎదమచేయి లేదా మోచేతిని వాడాలి. రాష్ట్రంలోని కంటైన్మెంట్ జోన్లలో జూన్ 30వ తేదీ వరకు లాక్‌డౌన్ కొనసాగుతుందని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించారు కనుక జాగ్రత్తలు తీసుకోవాల్సింది మనమే. ఇతర ప్రాంతాల్లో జూన్ 7వ తేదీవరకు లాక్‌డౌన్ అమలులో ఉంటుందని తెలిపారు. రాత్రిపూట రాష్ట్రమంతటా కర్ఫ్యూ కొనసాగుతుంది. లాక్‌డౌన్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం జారీచేసిన తాజా ఆదేశాల నేపథ్యంలో కంటైన్మెంట్ జోన్లు మినహా ఇతర ప్రాంతాల్లో కేంద్రం సూచించిన సడలింపులు అమలుచేయాలని నిర్ణయించారు. కంటైన్మెంట్ జోన్లలో కట్టుదిట్టంగా లాక్‌డౌన్ అమలుచేయాలని, రాష్ట్రవ్యాప్తంగా రాత్రి 9 నుంచి ఉదయం 5 గంటల వరకు కర్ఫ్యూను కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. రాత్రి 8 గంటల వరకు దుకాణాలు తెరిచి ఉంచాలని చెప్పారు. అంతర్రాష్ట్ర రాకపోకలపై నియంత్రణ అవసరం లేదని చెప్పారు. దీంతో కంటైన్మెంట్ జోన్లలో లాక్‌డౌన్ నిబంధనలన్నీ కఠినంగా అమలవుతాయి. కంటైన్మెంట్ లేని ప్రాంతాల్లో కార్యకలాపాలకు అనుమతి ఇచ్చారు. మే 27వ తేదీన ఇచ్చిన ఉత్తర్వులన్నీ జూన్ 7 వరకు కొనసాగుతాయని తెలిపారు. ఇందులో కొన్నింటికి మినహాయింపులు ఇస్తున్నట్టు పేర్కొన్నారు. రాత్రి 9 నుంచి ఉదయం 5 గంటల వరకు కర్ఫ్యూ సమయంలో దవాఖానలు, మెడికల్ షాపులకు అనుమతి ఇచ్చారు. మిగతా అన్నిరకాల దుకాణాలు రాత్రి 8 గంటలవరకు తెరుచుకునే వెసలుబాటు ఇచ్చారు. ఇకపై ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణలోకి రావడానికి ప్రత్యేక అనుమతి అవసరం లేదని స్పష్టంచేశారు.

కరోనా వైరస్ అదృశ్య మహమ్మారైతే...
దానిపై పోరాడుతున్న డాక్టర్స్, హెల్త్ వర్కర్స్ అజేయ శక్తి లాంటి వారు

రాజీవ్‌గాంధీ వర్సిటీ హెల్త్ సైన్సెస్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ప్రధాని మోడీ
మన సోల్జర్స్‌పై దాడులు అనాగరికి చర్యని వెల్లడి
కరోనాపై పోరులో తుది విజయం సాధిస్తామని ధీమా

న్యూఢిల్లీ,జూన్1(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ అదృశ్య మహమ్మారైతే.. దాంతో పోరాడుతున్న డాక్టర్స్, హెల్త్ వర్కర్స్ అజేయ శక్తి లాంటి వారని ప్రధాని నరేంద్ర మోడీ మెచ్చుకున్నారు. ఈ పోరులో మెడికల్ వర్కర్స్ తప్పక విజయం సాధిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

కర్నాటకలోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ సిల్వర్ జూబ్లీ వేడుకలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఢిల్లీనుంచి ప్రధాని మోడీ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పలు విషయాలపై మాట్లాడారు. మహమ్మారి లేకపోతే ఈ స్పెషల్ డే నాడు మీతో కలసి బెంగళూరులో ఉండటానికి ఇష్టపడతానని మోడీ చెప్పారు.

'వైరస్ కనిపించని శత్రువు అయ్యుండొచ్చు.. కానీ మన యోధులైన మెడికల్ వర్కర్స్‌ను అజేయ శక్తిగా చెప్పొచ్చు. అదృశ్య,అజేయ శక్తుల మధ్య జరుగుతున్న పోరు ఇదని అభివర్ణించారు. మా వైద్య సిబ్బంది కచ్చితంగా గెలుస్తారు.

వైరస్ ను రూట్ లెవల్ నుంచి ఎదుర్కోవడంలో మెడికల్ కమ్యూనిటీతోపాటు కరోనా వారియర్స్ హార్డ్ వర్క్ దాగి ఉందన్నారు. డాక్టర్లు, మెడికల్ వర్కర్స్ కూడా సైనికులే.. వారు యూనిఫామ్ లేని సోల్జర్స్ అని ప్రధాని అన్నారు. ఇలాంటి సమయంలో ప్రపంచం మొత్తం మన డాక్టర్లు, నర్సులు, మెడికల్ స్టాఫ్, సైంటిఫిక్ కమ్యూనిటీ వైపు ఆశగా, కృతజ్ఞతా భావంతో చూస్తోంది. సఫాయి వర్కర్స్, డాక్టర్స్, నర్సులపై హింస, దూషణ, అనాగరిక ప్రవర్తనను ఆమోదించం అని మోడీ పేర్కొన్నారు. కంటికి కన్పించని శత్రువుపై పోరాటం చేస్తున్న దశలో వారిపై ఎలాంటి అనాగరిక చచర్యలు కూడా ఆమోద యోగ్యం కాదన్నారు. కరోనా యోధులు నిరంతరం కష్టపడుతున్నారని, వారిపట్ల దురుసుగా ప్రవర్తించడం మంచిదికాదన్నారు. కరోనాపై పోరాటంలో భారత్ ముందుందని చెప్పారు. ఆరోగ్యసేతు యాప్‌ను ప్రతిఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఆయుష్మాన్ భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య సంరక్షణ పథకం అని చెప్పారు. ఈ పథకం ద్వారా రెండేండ్లలో కోటి మంది లబ్దిపొందారని తెలిపారు. మహిళలు, గ్రామీణ ప్రాంతాలకు చెందినవారే అత్యధికంగా ఈ పథకంలో లబ్దిపొందరని వెల్లడించారు. దేశవ్యాప్తంగా 22 ఎయిమ్స్‌లను ఏర్పాటుచేసుకున్నామని, గత ఐదేండ్లలో ఎంబీబీఎస్ సీట్లు 30 వేలు, పీజీ సీట్లు 15 వేలు పెరిగాయని చెప్పారు.

కేబినెట్ భేటీలో చరిత్రాత్మక నిర్ణయాలు: కేంద్రమంత్రి జవదేకర్

న్యూఢిలీ, జూన్ 1: దేశవ్యాప్తంగా 6 కోట్లకుపైగా ఎంఎస్ఎంఈలున్నాయని. ఎంఎస్ఎంఈల నిర్వచనం మరింత విస్తరించామని కేంద్ర సమాచారశాఖ మంత్రి ప్రకాశ్ జవదేకర్ అన్నారు. కేంద్రకేబినెట్ సమావేశమనంతరం ప్రకాశ్ జవదేకర్ మీడియాతో మాట్లాడుతూ.. కేబినెట్ భేటీలో చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. రైతులు, ఎంఎస్ఎంఈల విషయమై కేబినెట్ భేటీలో నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పారు.

ఆర్థికవ్యవస్థ బలోపేతంలో ఎంఎస్ఎంఈలది కీలకపాత్ర అని..దేశప్రగతిలో ఎంఎస్ఎంఈలు ముఖ్యపాత్ర పోషించాల్సి ఉందని జవదేకర్ అభిప్రాయపడ్డారు. ఎంఎస్ఎంఈల కోసం రూ.50 వేల కోట్ల ఈక్విటీ పెట్టుబడులు పెట్టినట్లు తెలిపారు. రైతులను ఆదుకునేందుకు అనేక చర్యలు తీసుకున్నామన్నారు. కరోనా మహమ్మారి కారణంగా పేదలు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. లాక్‌డౌన్ ప్రకటించిన రెండు రోజుల్లోనే రూ.1.70 లక్షల కోట్ల ప్యాకేజీని ప్రకటించడం జరిగింది. 20 కోట్ల మంది మహిళల బ్యాంకు ఖాతాల్లోకి నగదు జమచేశామని పేర్కొన్నారు.

అంతర్రాష్ట్ర రవాణాకు అనుమతించం: గోవా సీఎం

పనాజి, జూన్ 1: కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల్లో పేర్కొన్నట్లుగానే తమ రాష్ట్రంలో తాజా లాక్‌డౌన్ సడలింపులన్నీ వర్తింపజేస్తామని, అయితే అంతర్రాష్ట్ర రవాణాకు మాత్రం ఇప్పట్లో అనుమతించబోమని గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అన్ని సడలింపులను రాష్ట్రంలో కూడా అమలు చేస్తాం. అంతర్రాష్ట్ర రవాణాకు మాత్రం ఇప్పుడప్పుడే అనుమతిం చం అని గోవాం సీఎం చెప్పారు. కేంద్ర హోంశాఖ లాక్‌డౌన్ సడలింపులకు సంబ ంధించి ఆదివారం మార్గదర్శకాలు జారీ

గుర్తించవలసిన తరుణం ఆసన్నమైంది.

నేటినిజం
మంగళవారం 2-6-2020

ఇప్పుడు దేశ రాజధాని నగరంలోని బడా పాఠశాలల్లో చదువుకుంటున్న లాక్‌డౌన్ రోజుల్లో మగపిల్లలు ఒక సామాజిక మాధ్యమంలో గ్రూపు ఏర్పాటు చేసుకుని వికృతమైన పోకడలకు పోతున్నారని వెల్లడైన ఉదంతం మరోసారి ఎత్తిచూపింది. ఈ గ్రూపు గురించి దేశమంతా చర్చించుకుంటుండగా బాలికలమధ్య కూడా ఇదే మాదిరి గ్రూపు ట్విటర్‌లో నడుస్తోందన్న వార్త అందరినీ ఆశ్చర్యపరిచింది. ఒక బాలుడు లేదా బాలిక సంపూర్ణమైన, బాధ్యతాయుతమైన పౌరులుగా రూపుదిద్దుకోవాలంటే అటు తల్లిదండ్రుల ప్రమేయం, ఇటు విద్యా వ్యవస్థ ప్రమేయం తప్పనిసరి. ఆ రెండూ సాధ్యం కానప్పుడు పర్య వసానాలు ఇలాగే వుంటాయి. సామాజిక మాధ్యమం 'ఇన్‌స్టాగ్రామ్'లో కొందరు మగపిల్లలు 'బాయ్స్ లాకర్ రూం' పేరిట గ్రూపు కట్టి, అందులో తమ సహ విద్యార్థినులను కించపరుస్తూ వ్యాఖ్యలు చేయడం, వారి ఫొటోలను అసభ్యకరంగా మార్ఫింగ్ చేయడం వంటివి యధేచ్ఛగా సాగించడమే కాదు... కొందరు బాలికల పేర్లు చెప్పి, వారిపై సామూహిక అత్యాచారం చేద్దామంటూ మాట్లాడుకోవడం దిగ్భ్రాంతి కలిగిస్తుంది.

ఇలా మాట్లాడుకుంటున్న వారిలో చాలామంది మైనర్లు ఉన్నారు. ఆ పనులు చేస్తే తాము నేరస్తులుగా మారతామన్న కనీస అవగాహన కూడా లేనివారు. ఇందులో 50మంది విద్యార్థులున్నారని, వారిలో 26మందిని గుర్తించామని పోలీసులు చెబుతున్నారు. ఒకరిద్దరిని అరెస్టు చేసి జువెనైల్ హెూం కు తరలించారు కూడా. ఇదంతా చూసి గ్రూపులోని ఒక బాలుడు ఆందోళనలో పడి ఆత్మహత్య చేసుకున్నాడు. పద్నాలుగేళ్లు కూడా లేని ఒక బాలుడిని యాదృచ్ఛికంగా ఈ గ్రూపులో చేర్చడం, అతను తన సహ విద్యార్థిని మార్ఫింగ్ ఫొటోను గమనించి కలవరపడి ఆమెకు స్క్రీన్ షాట్‌లు పంపడం, ఆమెనుంచి మరికొందరు బాలికలకు అవి చేరడంతో ఈ వ్యవహారం వెలుగు చూసింది. ఇదంతా చూసి కొందరు ఆడపిల్లలు హడలెత్తి అసలు స్కూల్‌కే వెళ్లబోమనడం, ఒకరిద్దరు తల్లిదండ్రులు పిల్లల్ని స్కూల్ మాన్పించాలని చూడటం గమనిస్తే పరిస్థితి ఎంతగా దిగజారిందో అర్థమవుతుంది. సమాచార సాంకేతికత రోజురోజుకీ వృద్ధి చెందుతోంది. ఒకప్పుడు కంప్యూటర్ లేదా ల్యాప్‌టాప్ వుంటే మాత్రమే చూడగలిగేవి అరచేతుల్లో ఇమిడే స్మార్ట్‌ఫోన్‌లలో లభ్యమవుతున్నాయి. ఆ ఫోన్ ద్వారా తమ పిల్లలు ఎటువెళ్లారో, ఎక్కడున్నారో స్పష్టంగా తెలుసుకోగలిగే సాంకేతికత అందుబాటులోకొచ్చింది. కానీ ఆ ఫోన్‌లో వాళ్లేం చూస్తున్నారో, ఎలాంటి విష సంస్కృతిని ఒంట బట్టించుకుంటున్నారో, ఏ రకమైన వీడియో గేమ్‌లు ఆడుతున్నారో మాత్రం తల్లిదండ్రులకు తెలియదు. టీచర్లకు తెలియదు. కార్పొరేట్ స్కూళ్లు పుట్టుకొచ్చాక విద్యార్థులు వినియోగదారులయ్యారు. ఉపాధ్యాయులు సర్వీస్ ప్రొవైడర్లయ్యారు. కార్పొరేట్ స్కూళ్లు అడిగినట్టుగా లక్షలకు లక్షలు చెల్లి స్తున్నాం గనుక, అంతా వారిదే బాధ్యతన్నట్టు తల్లిదండ్రులు ప్రవర్తిస్తున్నారు. ఆఖరికి ఈ లాక్‌డౌన్ సమయంలో కూడా పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకుండాపోయిందని, వారు ఏ ప్రభావాల్లో పడుతున్నారో తెలియకుండాపోయిందని తాజా ఉదంతం వెల్లడిస్తోంది. లాక్‌డౌన్‌తో బయటికెళ్లే అవకాశం లేకపోవడంతోనే ఇలాంటి వికృతపోకడలు పుట్టుకొచ్చాయని కొందరంటున్నది నిజం కాదు. నిరుడే ఈ మాదిరి కేసులు బయటికొచ్చాయని, 'బాయ్స్ లాకర్ రూం' వంటి గ్రూపులు అసంఖ్యా కంగా వున్నాయని డిజిటల్ మీడియా నిపుణులు చెబుతున్న మాట. ఎక్కడో ఏదో జరిగిందని మీడియా ద్వారా తెలుసుకుని, సమాజం ధ్వంసమవుతున్నదని ఆవేదనపడే తల్లిదండ్రులు తమ ఇంట్లోనే ఒక నేరస్తుడు మొగ్గ తొడుగుతున్నాడని, తమ పెంపకంలో వున్న బాలిక క్రమేపీ ఒక ఊబిలో కూరుకుపోతున్నదని గుర్తించకపోవడం ప్రమాదకరమైన స్థితి. తల్లిదండ్రులకూ, సంతానానికీ... టీచర్‌కూ, విద్యార్థికీ మధ్య వుండాల్సిన మానవీయ సంబంధాలు పూర్తిగా తెగిపోయిన జాడలు ఈ తాజా ఉదంతంలో బయటపడుతున్నాయి. నిత్యం తమతో సంభాషించే పిల్లల్లో తమకు తెలియని మరొక రున్నారని... ఆ మరొకరు క్షణక్షణానికీ పెరిగి పెనుభూతమై, స్వీయవిధ్వంసం దిశగా అడుగులేస్తు న్నారని, సమాజానికి ముప్పుగా మారబోతున్నారని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించవలసిన తరుణం ఆసన్నమైంది.

పేద విద్యార్థులకు వరంగా మధ్యాహ్న భోజనం

సత్ఫలితాలిస్తున్న సన్న బియ్యం పథకం

భోజనంతో పాఠశాలల్లో పెరిగిన హాజరు శాతం

నిజామాబాద్,జూన్1(ఆర్ఎన్ఎ): తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం మధ్యాహ్న భోజనం పథకం సత్ఫలితలిస్తున్నది. ఈ పథకం పేద విద్యార్థులకు వరంగా మారడంతో పాటు పాటశాలల్లో విద్యార్థుల హాజరు శాతం గణనీయంగా పెరిగిందని గణాంకాలు వెల్లడించాయి. బడి ఈడు పిల్లలు బడి మానివేసే సంఖ్య బాగా తగ్గింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మార్పునకు ఇది ఎంతో దోహదం చేస్తున్నది. ఈ పథకానికి పేదవర్గాల నుంచి విశేష ఆదరణ పెరిగింది. ప్రభుత్వ విద్యా లక్ష్యాలను నెరవేర్చడంతో పాటు ఉన్నత పౌరులుగా తీర్చి దిద్దే కార్యక్రమం కొనసాగు తున్నది. జిల్లాల్లో ఎలాంటి అడ్డంకులు లేకుండా ఈ పథకం కొనసాగుతోంది. ప్రభుత్వం ఈ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రాథమిక పాటశాలలో తొలుత ఒకటవ తరగతి నుంచి కేవలం ఐదవ తరగతి విద్యార్థులకు ప్రారంభించింది. 2008 అక్టోబర్ ప్రాథమికోన్నత పాటశాల విద్యార్థులకు అనగా 6 వ తరగతి నుంచి 8 వ తరగతి వరకు పొడగించారు. తదుపరి ఈ పథకాన్ని జాతీయ బాల కార్మిక ప్రాజెక్ట్ (ఎన్.సి.ఎల్.పి) క్రింద నిర్వహించే విద్యా సెంటర్లలో కూడా 2010-11 విద్యా సంవత్సరం నుంచి అమలు చేస్తున్నారు. మధ్యాహ్న భోజనం పథకం నిర్దేశిత పథకం లక్ష్యాలు సాధించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్నది. సమాజంలో నెలకొన్న అంతరాలను, ఆర్థిక అసమానతల ప్రభావం విద్యార్థుల దరి చేరకుండా నిజాయితీగా అమలు చేస్తున్నది. ఎదిగే విద్యార్థుల పోషకాహారం అందించి, పిల్లల ఆరోగ్య స్థాయిని ఈ పథకం ద్వారా పెంచే ఉద్దేశ్యం ప్రధానం పాటశాల స్థాయిలో పేద విద్యార్థులకు కడుపునిండా సన్నబియ్యంతో భోజనం పెట్టే కార్యక్రమం ముఖ్యం. బడిమానేసే వారి సఖ్య తగ్గించేందుకు దోహదం. కులాల మధ్య సామాజిక సమానత సాధించటంతో పాటు మహిళా సాధికారికత, ఉపాధి లక్ష్యంగా ఈ పథకాన్ని ప్రభుత్వం చిత్త శుద్ధితో అమలు చేతున్నది. ఈ పథకం అమలు పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నది. దీనికి అవసరమైన నిధులను 100 శాతం రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తున్నది. సూపర్ ఫైన్ రకం సన్న బియ్యంతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్న ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతోంది. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సకాలంలో అందించేందుకు ఎలాంటి అవాంతరాలు రాకుండా దీని కోసం పనిచేసే వారికి తగిన గౌరవ పారితోషికం ప్రభుత్వం అందిస్తున్నది. 2009 డిసెంబర్ ఒకటి నుంచి కుక్, హెల్పర్ కు రూ.1000 పారితోషికం అమలు చేస్తున్నది. 25 మంది విద్యార్థులకు ఒక కుక్-హేల్పర్ ను 25 నుంచి 100 మంది విద్యార్థులకు ఇద్దరు కుక్-హెల్పర్ లను, 100 మంది విద్యార్థులు దాటితే అదనంగా మరో కుక్-హెల్పర్ ను నియమించే విధంగా చర్యలు చేపట్టారు. మధ్యాహ్న భోజనం పథకం ద్వారా విద్యార్థులకు వారం రోజుల పాటు ప్రత్యేకంగా మెనూ రూపొందించి అమలు చేస్తున్నారు. తగిన మోతాదులో కాలరీలు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఆహారంలో గోధుమలు,అన్నం, పప్పు ధాన్యాలు, కూరగాయలు, నూనె, కొవ్వు పదార్థాలు, ఉప్పు, వారానికి మూడు పర్యాయాలు గుడ్లు తదితర వాటిని తగిన మోతాదుల్లో అందిస్తున్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు. అవకతవకలకు ఆస్కారం లేకుండా తగిన నిఘా కొనసాగుతున్నది. అక్రమాలకూ పాల్పడితే ఖటిన చర్యలు తీసుకుంటున్నారు.

నాణ్యమైన భోజనం కోసం నిఘా

తెలంగాణ రాష్ట్రంలో మధ్యాహ్న భోజనం పథకం పై నిరతరం నిఘా పెట్టి సరైన పద్ధతిలో అమలు చేసేందుకు విజిలెన్స్ విభాగాన్ని ఏర్పాటు చేసారు. మకేంద్ర ప్రాయోజిత పథకమైనప్పటికి రాష్ట్ర ప్రభుత్వం తన సొంత ఖర్చుతో సన్న బియ్యం, వారానికి మూడు గుడ్లు అందిస్తున్నామన్నారు. దేశం మొత్తంలో ఈ పథకం 8 వ తరగతి వరకే అమలు చేస్తుండగా మన రాష్ట్రం లో 9,10 తరగతులకు సైతం ప్రభుత్వ నిధులకు అమలు చేస్తున్నట్లు అధికారులు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకం 28,623 పాటశాలల్లో అమలు చేస్తుండగా ఏటా రూ.677 కోట్లు ఖర్చు చేస్తుండగా ఇందులో కేంద్రం నుంచి రూ.300 కోట్లు మాత్రమే వస్తున్నాయన్నారు. కేంద్ర ప్రాయోజిత పదకమైనందున కేంద్రం నుంచి 60 శాతం రాష్ట్రం నుంచి 40 శాతం నిధులు ఖర్చు చేయాల్సి వుండగా తెలంగాణ లో మాత్రం కేంద్రం నుంచి 40 శాతం నిధులు మాత్రమే వస్తున్నాయి. అవసరమైతే ఇంటర్ వరకు పొడిగించాలని ఆలోచిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పై భారం పడుతున్న మన విద్యార్థుల కోసమని ఆలోచించి ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు.

అంతర్ రాష్ట్ర బస్సు సర్వీసులపై త్వరలో నిర్ణయం

ఆయా రాష్ట్రాలతో చర్చించే అవకాశం

హైదరాబాద్,జూన్1(ఆర్ఎన్ఎ): హైదరాబాద్ మినహా మిగతా జిల్లాల్లో ప్రారంభమైన ఆర్టీసీ బస్సులు ఇకపై ఇతర రాష్ట్రాలకు వెళ్లనున్నాయి. అంతర్రాష్ట్ర రాకపోకలపై ఉన్న ఆంక్షలను హోం శాఖ ఎత్తివేయడంతో రాష్ట్రాల మధ్య బస్సు సేవలు ప్రారంభంకానున్నాయి. కరోనా కేసుల విషయంలో పలు రాష్ట్రాల్లో తేడాలు ఉండటంతో ఆచితూచి అడుగు వేయాల్సి ఉంటుందని అధికారులు చెప్తున్నారు. ఆయా రాష్ట్రాల సమన్వయంతో బస్సులు నడిపించాల్సి ఉంటుందని, ఇతర రాష్ట్రాలకు బస్సులు ప్రారంభించాలా వద్దా అనే అంశంపై త్వరలో స్పష్టత రానున్నదని అధికారులు పేర్కొంటున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పష్టంచేస్తున్నారు. తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 400 నుంచి 500 వరకు అంతర్రాష్ట్ర బస్సులు నడుస్తుంటాయి. ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడుకు రాకపోకలు సాగిస్తుంటాయి. నిర్ణీత పట్టణాలకు శని, ఆదివారాల్లో రద్దీ ఎక్కువ ఉంటుంది కాబట్టి ప్రత్యేక బస్సులను నడుపుతుంటారు. తెలంగాణ నుంచి ఎక్కువగా విజయవాడ, బెంగళూరు, శ్రీశైలం, రాయ్‌చూరు, ముంబై, చన్నైలకు బస్సులు వెళ్తుంటాయి. ఎక్స్‌ప్రెస్, డీలక్స్, సూపర్ లగ్జరీ, ఇంద్ర, గరుడ ప్లస్ బస్సులు సేవలందిస్తున్నాయి. ఇదే సమయంలో ఆయా రాష్ట్రాల బస్సులు తెలంగాణకు వస్తుంటాయి. లాక్‌డౌన్ కారణంగా పలు రాష్ట్రాల్లో ఎంతో మంది చిక్కుకుపోయి ఉన్నారు. ఆర్టీసీ బస్సులు ప్రారంభమైతే రాకపోకలకు మార్గం సుగమవుతుందని భావిస్తున్నారు. కంటైన్మెంట్ జోన్లలో కట్టుదిట్టంగా లాక్‌డౌన్ అమలు చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా రాత్రి 9 నుంచి ఉదయం 5 గంటల వరకు కర్ఫ్యూను కొనసాగించాలి. రాత్రి 8 గంటల వరకే దుకాణాలు తెరువాలి. అంతర్రాష్ట్ర రాకపోకలపై ఎలాంటి నియంత్రణ అవసరం లేదు.

స్టేట్ బ్యాంక్ ఎండీగా అశ్విని భాటియా

ముంబై, జూన్ 1: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తదుపరి మేనేజింగ్ డైరెక్టర్ అశ్విని భాటియా నియమితులు కానున్నారు. అలాగే, సెంట్రల్ బ్యాంక్ ఎండీగా ఎంవీరావ్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఎండీగా పీపీ సేన్‌గుప్తాల పేర్లను సిఫారసు చేశారు. ఈ మేరకు సోమవారం బ్యాంక్స్ బోర్డ్ బ్యూరో (బీబీబీ) ఒక ప్రకటనలో తెలిపింది. ఎస్బీఐ, సెంట్రల్‌బ్యాంక్, ఐవోబీ ఎండీలను నియమించేందుకు 30 మంది అర్హుల జాబితాను వడపోసిన తర్వాత ముగ్గురి పేర్లను ఫైనలైజ్ చేస్తూ నిర్ణయం తీసుకొన్నారు. అశ్విని భాటియా ప్రస్తుతం ఎస్బీఐ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉండగా.. కెనరా బ్యాంక్ డైరెక్టర్‌గా ఎంవీ రావ్ సేవలందిస్తున్నారు.

ఎస్బీఐ ఎండీగా ఉన్న పీకే గుప్తా మార్చి 31న పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానంలో అశ్విని భాటియా నియామకం జరుగనున్నది. కాగా, వచ్చే ఏడాది ఫిబ్రవరిలో పదవీ విరమణ చేయనున్న పల్లవ్ మహాపాత్ర స్థానంలో సెంట్రల్ బ్యాంక్ సీఎండీగా ఎంవీరావ్ సేవలందిస్తారు. వీరి నియామకాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేబినెట్ నియామక కమిటీ నిర్ణయం తీసుకోనున్నది. ప్రభుత్వరంగ బ్యాంకుల్లో చైర్మన్, సీఎండీ వంటి అత్యున్నత స్థాయి నియామకాలను జరిపేందుకు ప్రధాని మోదీ 2016లో బ్యాంక్స్ బోర్డ్ బ్యూరోను ఏర్పాటుచేశారు.

కేసీఆర్ నాయకత్వ పటిమకు తెలంగాణ సలామ్ !

హైదరాబాద్,జూన్1(ఆర్ఎన్ఎ): తెలంగాణ ఏర్పాటుకు ముందూ...తరవాత అన్న పరిస్థితులను బేరీజు వేసుకుంటే సమగ్రాభివృద్ధి దిశగా తెలంగాణ అనేక విజయాలు సాధించింది. మాటలు చెప్పడం..వాటిని అమలు చేసి చూపడం అన్నది సమర్థ నాయకుడి లక్షణం..లక్ష్యం కూడా. ఇప్పుడదే జరగుఉతోంది. సమగ్రాభివృద్ధికి తెలంగాణ రాష్ట్రం ఓ మోడల్‌గా మారింది. ఆరేళ్ల అతితక్కువ కాలంలో అపూర్వమైన ..అద్భుతమైనన ప్రగతిని తెలంగాణ సొంతం చేసుకుంది. ఉద్యమనేతే తెలంగాణ అధినేత కావడం వల్ల సమస్యలపై స్పష్టమైన అవగాహనతో ముందుకు సాగడం వల్లే ఇది సాధ్యమయ్యింది. సాధించిన విజయాలు తక్కువేం కావు..అలాగని అన్నీ సాధించారని చెప్పడడం లేదు. ఉమ్మడి రాష్ట్రంతో పోలిస్తే తెలంగాణ ఏర్పడ్డ తరవాత గత ఆరేళ్ల స్వల్ప వ్యవధిలో చేపట్టిన పనులు అమోఘమనే చెప్పాలి. నభూతో ..న భవిష్యత్ అన్న రీతిలో ముందుకు సాగుతున్న తీరు కెసిఆర్ నాయకత్వ పటిమకు నిదర్శనంగా చూడాలి. కాళేశ్వరం జలాలను కొండపోచమ్మ సాగర్ వరకు ఎత్తిపోసి...కొండను తాకేలా గోదారమ్మను తీసుకుని వచ్చిన అపరభగీరథుడు కెసిఆర్ అని చెప్పక తప్పదు. భగీరథ ప్రయత్నంలో గంగమ్మ ఆకాశం నుంచి కిందికి దుమికితే..గోదారమ్మ పాతాళం నుంచి కొండపైకి ఎక్కింది. ఇదో ప్రపంచ అద్భుతం కాక మరోటి కాదు. సముద్ర మట్టానికి దాదాపు 600 అడుగుల ఎత్తులో ఉన్న ప్రాంతానికి గోదావరిని తరలించిన తీరు మహాద్భుతం. ఇదంతా కెసిఆర్ నాయకత్వ ప్రతిభకు నిదర్శనం కాక మరోటి కాదు. ఇకపోతే గత ఆరేళ్లలో సాధించిన విజయాలు అనేకం. చేపట్టిన కార్యక్రమాలు అమోఘం. కాళేశ్వరం, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ,హరితహారం, నిరంతర విద్యుత్తు,రైతుబంధు,రుణమాఫీ,కెసిఆర్ కిట్లు,హాస్టళ్లకు సన్నబియ్యం పంపిణీ...పేదలకు పెన్షన్లు, విదేశీవిద్య కు ఆర్థిక సాయం,డబుల్ బెడర్‌రూమ్ ఇళ్ల నిర్మాణం...కొత్త జిల్లాల ఏర్పాటు..అన్నింటికీ మించి యాదాద్రి దేవాలయ పునర్నిర్మాణం వంటి కార్యక్రమాలు తెలంగాణ వైభవానికి ప్రతీకగా నిలుస్తాయి. ఉద్యమ సూరీడు ప్రభుత్వాధినేత కావడం వల్లనే అభివృద్ధి అన్న వెలుగులను చూడగలుగుతున్నాం.

ఇవన్నీ ఎవరైనా తక్కువ చేసిన మాట్లాడితే వారి గురించి మాట్లాడుకోవడం అనవసరం.. గత ఆరేళ్ల కాలం పరిశీలిస్తే సిఎంగా కెసిఆర్ కీలక నిర్ణయాలు తీసుకుని ప్రజా సంక్షేమానికి,అభివృద్ధికి పెద్దపీట వేశారనే చెప్పాలి. నోట్ల రద్దుతో అనేక ఒడిదుడుకులు ఎదురయ్యాయి. కరోనాతో కష్టాల పాలయ్యాం.అయినా తట్టుకుని నిలబడ్డ ధీరోదాత్త నాయకుడు కెసిఆర్. దీనికి ముందే తెలంగాణ పురోగమనంలో కీలక అడుగులు పడ్డాయి. ప్రధానం గా జిల్లాల విభజన, కొత్త జిల్లాల ఏర్పాటు చారిత్రక ఘట్టంగా పేర్కొనాలి. స్వాతంత్ర్య వచ్చాక ఇంతటి కీలక నిర్ణయాలు తీసుకున్న దాఖలాలు లేవు. 10 జిల్లాలు ఉన్న తెలంగాణను పాలనా వికేంద్రీకరణ లో భాగంగా 33 జిల్లాలో చేశారు. దేశంలో ఇంతటి అరుదైన నిర్ణయం తెలంగాణలో మాత్రమే జరిగింది. ఇక మరో విశేషమేమంటే సమైక్య రాష్ట్రం అవసరాలకు అనుగుణంగా రూపొందించిన అనేక పథకాలను, చట్టలాను మార్పు చేసుకుంటే తెలంగాణ అస్తిత్వానికి అనుగుణంగా సాగడం అన్నది కెసిఆర్ తీసుకున్న అతిపెద్ద నిర్ణయంగా చెప్పు కోవాలి. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ముఖ్యమైనవి. ఇకపోతే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో కూడా తెలంగాణ ఓ వెలుగు వెలుగనుంది. దేశానికి ఈ పథకం ఆదర్శం కాబోతున్నది. తన దత్తత గ్రామాలైన ఎర్రవల్లి, నర్సన్నపటల రూపు రేఖలను మార్చి ఇళ్లకు కొత్త అర్థం చెప్పారు. చెప్పడమే కాదు చేసి చూపారు. పేదలు కూడా గౌరవంగా బతికేలా చేశారు. రెండు పడకగదుల ఇళ్లు ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మందిలో కొత్త ఆశలు చిగురింపజేశాయి. తమకూ అటువంటి ఇళ్లు రాబోతున్నయన్న ఆనందంలో ఉన్నారు. రానున్న రెండేళ్లలో ఈ కలను సాకారం చేస్తామన్న హామీ ఇప్పుడు పేదలకు

సంజీవినిగా మారింది. తెలంగాణ కోటి ఎకరాల రతనాల వీణగా భాసిల్లాలంటే అందుకు కావలసిన సంకల్పబలం సమకూర్చుకున్నారు. సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణలో గతంలో మునుపెన్నడూ జరగని పనులు జరిగాయని చెప్పుకోవాలి. ఇంటింటికీ స్వచ్ఛమైన మంచినీటిని అందజేసే మిషన్ భగీరథ, చెరువులను పునరుద్ధరించి వాటిలో పుష్కలంగా నీళ్లు ఉండేటట్టు చూసే మిషన్ కాకతీయ, రెండు పడక గదుల ఇళ్లు, 36లక్షల మందికి ఆసరా పథకం కింద పెన్షన్లు అందజేత వంటి వినూత్న కార్యక్రమాలను ప్రభుత్వం సమర్థంగా చేపట్టింది. కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ లాంటివి కూడా ఎన్నో ఉన్నాయి. అన్నింటికి మించి హరితహారం కార్యక్రమం తెలంగాణకు పెద్ద అసెట్‌గా మారింది.నదులు, రిజర్వాయర్లనుంచి నేరుగా పైపులైన్లు ఏర్పాటు చేసి ఇంటింటికీ మంచినీటిని అంద జేయడం కోసం ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా మిషన్ భగీరథ కింద భారీ నిర్మాణాలు పూర్తి కావచ్చాయి. ఈ పనులను చేపట్టడంతో సిఎం కెసిఆర్ తనదైన ప్రత్యేకతను చూపారు. ఇక గురుకులాల ఏర్పాటు కూడా ఓ విప్లవాత్మకమైన మలుపుగా చెప్పుకోవాలి. పేదలకు ఉచిత విద్యను అందించే క్రమంలో ఇదో ముందు చూపుతో తీసుకున్న నిర్ణయంగా చెప్పుకోవాలి. మొత్తంగా తెలంగాణ ఆకాంక్షలకు అనుగుణంగా కెసిఆర్ తీసుకున్న కార్యక్రమాలు నిలిచాయని చెప్పాలి. ఈ స్ఫూర్తి రానున్న కాలానికి బాటలు వేసాలే ఉందనడంలో సందేహం లేదు. చేపట్టిన పనిని చివరి వరకు వదలకుండా చేసే ధైర్యం,స్థయిర్యం ఉన్న సిఎంగా కెసిఆర్ ముందుకు సాగాలన్న పట్టుదలతోనే ఉన్నారు. ఒక్కో పథకాన్ని పట్టాలకెక్కించి ముందుకు సాగుతున్న తీరు విపక్షాలను సైతం ఆశ్చర్యానికి గురి చేయడమే గాకుండా దేశంలోని వివిధ ప్రాంతాల నేతలను అకట్టుకునేలా చేస్తోంది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటినుంచి వ్యవసాయరంగంలో ఇబ్బందులను ఒక్కొక్కటిగా పరిష్కరించడంపై దృష్టి పెట్టారు. నా తెలంగాణ కోటి ఎకరాల మాగాణం అన్న నినాదంతో ముందుకు సాగుతున్నారు. ఇప్పటి వరకు చేపట్టిన పథకాలన్నీ మరికొద్ది కాలంలో పూర్తి కానున్నాయి. మరో నాలుగేళ్ల కాళంలో చేపట్టిన పనులన్నీ పూర్తవుతాయి. ఈ క్రమంలో తెలంగాణ అవతరణ దినోత్సవాన జరిగిన అభివృద్ధిని చూస్తే వావ్ తెలంగాణ అని అనిపించక మానదు.ఆశలను కల్పించడం వేరు.. వాటిని సాకారం చేయడం వేరు. తెలంగాణ కలను సాకారం చేసిన వ్యక్తిగా ధీరోదాత్త నాయకుడిగా చరిత్రలో చిరస్థాయిగా కెసిఆర్ నిలిచిపోతారు. ఒక్కో మెట్టు ఎక్కుతూ ఒక్కో హామీలను సాకారం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ప్రజలు భాగస్వాములైతే తెలంగాణ పురోభివృద్ధి మరింత ముందుకు వెళ్లనుంది. ఆ దిశగా ప్రజలంతా అడుగు వేస్తే అద్భుత తెలంగాణ ఏర్పడుతుందనడంలో సందేహం లేదు.

నిరుద్యోగం, ఆరోగ్య రంగాలకు ప్రాధాన్యం పెరగాలి

ఆర్థిక కట్టుబాట్లు పెరిగితేనే సాధ్యం

కిలో రూపాయి బియ్యంపై సమీక్షించాలి

హైదరాబాద్,జూన్1(ఆర్ఎన్ఎ): ఎలాంటి గందరగోళానికి తావివ్వకుండా ముక్కుసూటిగా తాను చెప్పదల్చుకున్నది ప్రజలకు చెప్పడం సిఎం కెసిఆర్‌కు అలవాటు. ఇందులో ఎలాంటి అనుమానాలు తావీయరు. తెలంగాణ ఉద్యమ నేపథ్యం.... కొత్తగా ఏర్పడ్డ తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వ ఏర్పాటు వరకు ప్రజలు కెసిఆర్‌నే నమ్మారు. తన ప్రణాళికలను అమలు చేయించగల ఉద్ధండుడిగా మరోమారు కేసీఆర్ నిరూపించారు. నిరంతర కరెంట్ కెసిఆర్ సాధించిన అతిపెద్ద విజయంగా చెప్పుకోవాలి. సిఎంగా కెసిఆర్

ఇప్పుడు అందరివాడు. అందరి ఆశలను తీర్చాల్సిన బాధ్యత ఆయనపై ఉంది. తెలంగాణ ఈ నాలుగేళ్లలో మరింత ప్రగతి సాధనలో ముందుకు సాగాల్సిన తరుణమిది. నరికొత్త తెలంగాణ ఆవిష్కరణకు శ్రీకారం చుట్టాలి. చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా సరికొత్త ఆలోచనలతో కార్యక్రమాలు సాగాల్సి ఉంది. పెండింగ్ పనులను పూర్తి చేసుకుంటూనే ప్రధానంగా నిరుద్యోగం, ఆరోగ్య రంగాలపై ప్రధాన దృష్టి సారించాల్సి ఉంది. చెరువుల పునరుద్ధరణ, మిషన్ భగీరథ, ప్రాజెక్టుల నిర్మాణం తదితర అంశాలతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలు ముందు కనిపిస్తున్న విజయాలు. తెలంగాణ పురోభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న తెరాస ప్రభుత్వాన్ని ప్రజలు మరోసారి దీవించారు. తెలంగాణ అభివృద్ధి, ఆదాయ ప్రగతి ఎట్టిపరిస్థితులో ఆగిపోకుండా చూడాల్సిన బాధ్యత కూడా కెసిఆర్‌పైన ఉంది. నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన, స్వయం ఉపాధి పథకాలు పెద్ద ఎత్తున చేపట్టాలి. మన తెలంగాణలో ఎన్నో వనరులు ఉన్నాయి. వాటిని సద్వినియోగం చేసుకుంటే ఇదేమంత పెద్ద కష్టమైన పని కాదు. యువతలో నిరుత్సాహం, బాధ ఉన్నాయని గుర్తించిన కెసిఆర్ ఈ వైపు ప్రత్యేక దృష్టి సారిస్తే తప్ప ఈ లక్ష్యం సాధ్యంకాదు. వారికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు పెంచే ప్రయత్నం చేస్తామని ఇచ్చిన భరోసా మేరకు కృషి జరగాలి. ఉద్యోగ ఖాళీలను వీలైనంత త్వరగా భర్తీ చేస్తామని గతంలోనే చెప్పారు. ప్రభుత్వేతర రంగాల్లోనూ విరివిగా ఉపాధి లభించేలా టీఎస్ ఐపాస్.. ఐటీలలో ఉన్న అవకాశాలతో ప్రయత్నం చేసారు. నిజానికి వ్యవసాయానుబంధ రంగాలను విస్తరించి ముందుకు సాగితే మంచి ఫలితాలు సాధించవచ్చు. అందుకు తగిన వనరులు ఉన్నాయి. దీంతో ఉపాధి పెరుగుతుంది. ఇప్పటికే 24 గంటల ఉచిత కరెంట్, రైతుబంధు, రైతు బీమా అమలు చేస్తున్నందున అనుబంధ రంగాలను అభివృద్ధి చేసుకుంటూ పోవాలి. అనుత్పాదక రంగాలకు సంబంధించి కొంత ధైర్యంగా పోవాలి. కిలో రూపాయి బియ్యం ప్రభుత్వ ఖజానాకు గుదిబండగా మారింది. ఇది కొందరి జేబులు నింపే కార్యక్రమంగా సాగుతోంది. మరికొందరికి ఆదాయవనరుగా ఉంది. ఇలాంటి పథకం వల్ల ప్రభుత్వ సొమ్ము వృధా అవుతోంది. దీనిని అరికట్టాల్సి ఉంది. సిఎం కెసిఆర్ ఇలాంటి గుదిబండ పథకాలను పెకిలించాలి. ఎందుకంటే ఇప్పుడు సంక్షేమానికి మరిన్ని నిధులు వెచ్చించాలి. పెన్షన్లను డబులు చేస్తామని హామీ ఇచ్చారు. రూ. 2,000 పింఛనుతో ధీమాతో బతికేలా.. చేశారు. సంపూర్ణ ఆరోగ్య తెలంగాణ దిశగా ప్రతి వ్యక్తి రికార్డు తయారు చేస్తామన్నారు. ఈఎన్‌టీ, దంతాలు, అత్యుత్తమమైన ఆరోగ్య పరీక్షలను చేపట్టి ప్రజలందరి రికార్డు తయారు చేస్తామన్నారు. ఇవన్నీ ముందుకు సాగాలంటే ప్రభుత్వ ఖజానాలో డబ్బులు ఉండాలి. ఈ విషయంలో చర్చ చేసి కిలోబియ్యం పథకాన్ని సరళీకరించాలి. అది ఎలా చెప్పారన్నది ఇక్కడ ముఖ్యం కాదు. ఆచరించి చూపడానికి ప్రయత్నం కావాలి. ప్రజల సహకారంతో అంకితభావంతో పని చేస్తామని చెప్పిన దరిమిలా ఇక ఈ నాలగేళ్లు ప్రధాన సమస్యలపైనే పోరాడితే మంచిది. ప్రజల



పశ్చిమ బెంగాల్‌లో తెరుచుకొన్న ఆలయాలు

కోల్‌కతా, జూన్ 1: కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో లాక్‌డౌన్ విధించడంతో బడులు, గుడులు మూతపడ్డాయి. బడులు ఇప్పుడిప్పుడే తెరుచుకొనే అవకాశాలు కనిపించడంలేదు. అయితే, కొన్ని రాష్ట్రప్రభుత్వాలు మాత్రం గుడులను తెరిచేందుకు ముందుకొస్తున్నాయి. ఇప్పటికే కర్ణాటక ప్రభుత్వం దేవాలయాలను తెరిచేందుకు సమ్మతించగా.. నేటి నుంచి ఆలయాలను భక్తులకు అందుబాటులో ఉంచేందుకు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సిద్ధమైంది. అయితే, అతిపురాతన కాళీఘాట్ ఆలయంతోపాటు కాథడ్రల్ చర్చిని తెరిచేందుకు మాత్రం అక్కడి ప్రభుత్వం ససేమిరా అంటున్నది. కాళీఘాట్ ఆలయం తెరిచారనుకొని చాలా మంది భక్తులు వచ్చి.. దేవాలయం తలుపులు తెరుచుకోకపోవడంతో బయటి నుంచే దేవుడ్ని మొక్కడం కనిపించింది.

అదేవిధంగా, కోల్‌కతాలో ప్రసిద్ధమైన కాథడ్రల్ చర్చిని కూడా ప్రభుత్వం మూసివుంచింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశాలు ఉండటంతో ఈ చర్చిని అందుబాటులోకి తేవడంలేదని ప్రభుత్వం చేసింది. కాగా, చర్చి ఆఫ్ అవర్ లేడీ ఆఫ్ దాలర్స్, సీల్దా చర్చిలను తెరిచినప్పటికీ పది మంది చొప్పున ప్రార్థనలు నిర్వహించేందుకు అనుమతించారు. ఇలాఉండగా, మసీదుల్లో ఐదుగురుకు మించి నమాజు చేయకుండా చూసుకొంటూ, ఇండ్లలోనే ప్రార్థనలు చేయాలని బెంగాల్ ఇమాం అసోసియేషన్ ముస్లింలకు సూచించింది. రాష్ట్రంలో ఆలయాలను తెరుస్తున్నట్టు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గత నెల 29 నే ప్రకటించారు.

చిన్నారి ఆత్మస్థయిర్యం

ప్రమాదంలోనూ ఆలోచనతో ముందడుగు

అంబులెన్స్ రాకతో బతికిన చిన్నారులు

నిజామాబాద్,జూన్1(ఆర్ఎన్ఎ): ప్రమాదం జరిగిన వెంటనే ఆ చిన్నారి ఆత్మస్థైర్యం కోల్పోకుండా సమయ స్ఫూర్తితో వ్యవహరించి రెండు ప్రాణాలు కాపాడింది. వివరాలు.. మోర్తాడ్ నుంచి ఆర్మూర్‌కు వెళ్తుండగా శుక్రవారం రాత్రి వేల్పూర్ మండలం కుకునూర్ క్రాస్‌రోడ్డు వద్ద కారు చెట్టును ఢీకొన్న విషయం తెలిసిందే. ఈ సమయంలో కారులో మోర్తాడ్‌కు చెందిన శ్రీనివాస్, ఆయన భార్య లావణ్య, కూతురు హర్షిత(11), అతడి స్నేహితుడు కృష్ణతేజ ఉన్నారు. ప్రమాదంలో శ్రీనివాస్ అక్కడిక్కడే మరణించారు. కాగా లావణ్య, కృష్ణతేజ తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి చేరుకున్నారు. హర్షితపైకి ఆమె తల్లి లావణ్య ఒదిగి పోయారు. ఎంత పిలిచినా కారులో ఎవరు పలుకకపోవడంతో హర్షిత కారు అద్దం పగులగొట్టి బయట వెళ్తున్న వారిని సాయం కోసం అడిగింది. వాహనాల్లో వెళ్తున్న వారు ఎవరు పట్టించుకోలేదు. చివరకు నడుచుకుంటూ వేరే రాష్ట్రానికి వెళ్తున్న ఓ వ్యక్తి స్పందించి ఆ చిన్నారిని బయటకు తీశాడు. వెంటనే హర్షిత తన తండ్రి ఫోన్ నుంచి 108కు, తన తండ్రి స్నేహితుడు దామోదర్‌కి ఫోన్ చేసింది. దీంతో అంబులెన్స్ సిబ్బంది వచ్చి లావణ్య, కృష్ణతేజకు ప్రథమ చికిత్స చేసి, ఆస్పత్రికి తరలించారు. ఇదే వాహనంలో హర్షిత కూడా వెళ్లింది. అంతకు ముందే దామోదర్‌కు సంఘటన గురించి హర్షిత వివరించడంతో వారు మోర్తాడ్ నుంచి సంఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రస్తుతం లావణ్య, కృష్ణతేజ ఆస్పత్రిలో కోలుకుంటున్నారు.

గ్రామాల పరిశుభ్రతే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్ మాల్కాజిగిరి,జూన్ 1 : గ్రామాల్లో పరిశుభ్రతను పెంచి అంటు వాధ్యుల నుంచి ప్రజలను దూరం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన పట్టణ, పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా, ఘట్‌కేసర్ మండలం కొర్రెముల గ్రామంలో నిర్వహించి పారిశుధ్య కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. గ్రామాలను పూర్తి స్థాయిలో పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే సీఎం కేసీఆర్ ధ్యేయమన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే, గ్రామ ప్రగతి సాధ్యం అవుతుందని మంత్రి వివరించారు.

ముగురు కాలువలు, చెత్తా చెదారాన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేసి గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటిస్తే, ఎలాంటి అంటు వ్యాధులు దరిచేరవని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, అడిషన్ కలెక్టర్ శాంసన్, సీఈవో దేవసహాయం తదితరులు

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై నిషేధాజ్ఞలు కొనసాగింపు

-కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి

కరీంనగర్, జూన్ 1:సాధారణ పౌరులు, ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేదాజ్ఞలను ఈనెల 12 వరకు పొడిగించడం జరిగిందని కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాధులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.

మద్యం సేవించి మద్యం ప్రియులు వీధుల్లో, రోడ్లపై అసభ్యపదజాలంతో మాట్లాడుతుడటం అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించింది. మద్యంప్రియుల ఆగడాలకు కళ్కెం వేయడంతోపాటు ప్రజల భద్రత, రక్షణ కోసం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాల పరిమితి పొడిగించబడే అవకాశం ఉంది. ఐపిసి 188, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలనుసరించి నిషేదాజ్ఞలు ఉల్లఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. బహిరంగ ప్రదేశాల్లో మద్యంసేవించే వారిని పట్టుకునే ప్రతిస్థాయి అధికారికి రివార్డులను అందజేస్తామని ప్రకటించారు.

బ్లూకోల్ట్స్ బృందాలు అక్రమ కార్యకలాపాల నియంత్రణకు ప్రత్యేక సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి

బ్లూకోల్ట్స్,పెట్రోకార్ విభాగాలకు చెందిన పోలీసులు అన్నివర్గాలకు చెందిన ప్రజలతో సత్సంబంధాలను కొనసాగిస్తూ అక్రమకార్యకలాపాల నియంత్రణకు ప్రత్యేక సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని కరీంనగర్ వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ జి విజయ్‌కుమార్ అన్నారు. ప్రత్యేక సమాచార వ్యవస్థను ద్వారానే అక్రమకార్యకలాపాలకు సంబంధించిన విషయాలు వెలుగులోకి వచ్చేఅవకాశాలున్నాయని పేర్కొన్నారు.

కమీషనరేట్ కేంద్రంలో సోమవారం నాడు బ్లూకోల్ట్స్, పెట్రోకార్ విభాగాలకు చెందిన పోలీసులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కరీంనగర్ వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ జి విజయ్‌యుమార్ మాట్లాడుతూ బ్లూకోల్ట్స్, పెట్రోకార్ విభాగాలకు చెందిన పోలీసులు సాధారణ విధులతోపాటు అక్రమకార్యకలాపాల నియంత్రణలోనూ తమసమర్థతను చాటాలని పిలుపునిచ్చారు. నేరస్థలంలో ఆధారాలు చెదిరిపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలన్నారు. నేరాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో ముమ్మరంగా గస్తీలను కొనసాగించడం వల్ల నేరాలు నియంత్రణలోకి వస్తాయని తెలిపారు.

కేసీఆర్ ఎత్తుగడలతో చిత్తవుతున్న విపక్షం

ఎమ్మెల్యేలు, పార్టీ నేతల చేరికలతో బేజార్

ఎదురుదాడితో ఆత్మరక్షణలో పడ్డ నేతలు

హైదరాబాద్,జూన్1(ఆర్ఎన్ఎ): తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న కార్యక్రమాలు...జాతీయ దృష్టి, సిఎం కెసిఆర్ ను జాతీయ నాయకుడి స్థాయికి తీసుకుని వెళ్లాయి. దేశంలో ప్రత్యామ్నాయ నేతగా కెసిఆర్ ఎదిగారనడంలో సందేహం లేదు. దేశాన్ని ముందుకు నిడిపించే అన్ని అర్హతలు ఉన్న ఏకకై నాయకుడిగా ఇప్పుడు విపక్షాలకు సైతం కెసిఆర్ కనిపిస్తున్నారు. ఆరేళ్ల కాలంలో కెసిఆర్ చేపట్టిన పనులు, పథకాలు దేశవ్యవప్తంగా ఆదర్శ పొందాయి. కాంగ్రెస్ అయితే పోరాడే సైనికులను కోల్పోయింది. గెలిచిన ఎమ్మెల్యే లంతా అధికార పార్టీలో చేరడంతో రెక్కలు తెగిన పక్షిలా కొట్టుమిట్టాడుతోంది. ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయంగా వేసే అడుగులను వసిగట్టడంలో విఫలమయ్యారనే చెప్పాలి. కెసిఆర్ వేస్తున్న ప్రతి అడుగు వెనక రాజకీయ కోణం ఉందన్న విషయాన్ని ప్రతిపక్షాలు అంచనా వేయడంలో విఫలమయ్యాయి. ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రకటనలు పరిశీలిస్తే వారిలో ఆత్మవిశ్వాసం లోపించినట్టు కనిపిస్తోంది. ప్రభుత్వం పట్ల ప్రజలలో వ్యతిరేకత ఉందని, లాభపడేది తామే అని చెప్పుకుంటూనే గత అసెంబ్లీ ఎన్నికల్లో బోర్లా పడ్డారు. కెసిఆర్ వ్యూహం ఏమై ఉంటుందా అని తెలుసుకునే ప్రయత్నం చేయలేక పోతున్నారు. రాజకీయాలలో కేసీఆర్ వేసే అడుగులను అంచనా వేసి తదనుగుణంగా ప్రతివ్యూహాలను రచించుకోవడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమవుతూ వస్తోంది. 2014 ఎన్నికలలో దాదాపు పది మంది కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి పదవి కోసం పోటీపడ్డారు. ఇదే అదనుగా భావించిన కేసీఆర్ తన సహజ ధోరణికి భిన్నంగా తెలంగాణవ్యాప్తంగా కాలికి బలపం కట్టుకుని తిరిగి పార్టీ తరఫున ప్రచారం చేసుకున్నారు. దీంతో ఎన్నికలలో ఆయన శ్రమ ఫలించింది. మళ్లీ ఇప్పుడు కేసీఆర్ తన రాజకీయ వ్యూహాలకు పదునుపెట్టారు. అందుకే కాంగ్రెస్, బిజెపిలను వ్యూహాత్మకంగా దెబ్బకొడుతూ, వారి పాలనాకాలాన్ని నిశితంగా విమర్శిస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రజలలోకి దూసుకుపోయిన కేసీఆర్, పార్లమెంట్ ఎన్నికల్లో కూడా తనకు తిరుగులేదని నిరూపించుకున్నారు. అందుకే అధికార తెలంగాణ రాష్ట్ర సమితిలో నిత్య నమరోత్సాహం కనిపిస్తుంటుంది. ప్రతిపక్షాలలో బేలతనం ప్రస్ఫుటంగా ఉంది. కెసిఆర్ అడుగులు ఎటు పడుతున్నాయన్నది గ్రహించి ప్రతిచర్యలు తీసుకోవలసిన ప్రతిపక్షాలు నిస్సహాయ స్థితిలో ఉన్నట్టు కనిపిస్తున్నాయి. భారతీయ జనతా పార్టీ నాయకుల పరిస్థితి మరీ దయనీయంగా ఉంది. ప్రజలలో ఏ మాత్రం అసంతృప్తి ఉన్నా దాన్ని తొలగించడానికై కేసీఆర్ చివరి వరకు ప్రయత్నాలుచేస్తారు. అందుకే విపక్ష ఎమ్మెల్యేలను, నాయకులను అధికార పార్టీలో చేర్చుకుని పార్టీని మరింత బలోపేతం చేస్తే వచ్చారు. సమస్యలపై కాంగ్రెస్ ఫోకస్ పెట్టడంలో ఎప్పుడూ విఫలం అవుతూనే ఉంది. దానికితోడు నాయకత్వ సమస్యా ఉంది. ఇదే టిఆర్ఎస్ బలంగా చెప్పాలి.

రైతుబంధుతో అన్నదాతలకు భవిష్యత్‌పై భరోసా

తెలంగాణలో రైతు చరిత్రలో సరికొత్త అధ్యాయం

ఆరేళ్ల ప్రస్థానంలో ఎన్నో మైలురాళ్లు

హైదరాబాద్,జూన్1(ఆర్ఎన్ఎ): కొందరు కారణ జన్ములు ఉంటారు. ప్రజల కోసం నిరంతరం తపించే పాలకులు పుడుతారు. మనం పాలన చేసేది ప్రజలకోసమే అన్న ఆలోచనతో ముందుకు సాగుతారు. అందుకు అనుగుణంగా ఆలోచన చేస్తారు. తమ ఆలోచనలు కార్యారూపం దాల్చేలా చేస్తారు. తన ఆలోచనలకు పదనుపెట్టి ముందుకు నడిచి దానిని సాకారాం చేసిన క్రమంలో తెలంగాణ భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా అభివృద్ధికి బాటలు వేస్తున్న తరుణంలో కెసిఆర్ మదిలో పుట్టిన ఆలోచనే

రైతుబంధు పథకం. తెలంగాణ కల సాకారం అవుతుందని ఎవరు కూడా ఊహించలేదు. కానీ దానిని సాకారాం చేయడమే గాకుండా ఆరేళ్లగా అధికారంలో ఉండి తెలంగాణ సమస్యలపై యుద్ధభేరి మోగించిన సిఎం కెసిఆర్ ఒక్కో సమస్యను కొలిక్కి తీసుకుని వస్తున్నారు. జనాభాలో 70శాతం ఉన్న రైతన్నల కష్టాలు తెలిసిన నాయకుడిగా చేస్తున్న ఆలోచనలు, కార్యక్రమాలు ఒక్కొక్కటిగా కార్యరూపం దాలుస్తున్న వేళ తెలంగాణ చరిత్రలో అద్భుతమైన ఘట్టం ఆవిష్కృతం అయ్యింది. ఎవరి ఊహలకు కూడా తట్టని విధంగా రైతులకు పెట్టబడి పథకం రైతుబందు పథకాన్ని ప్రకటించడం, వేలాదిగా రైతులకు చెక్కులను పంపిణీ చేయడం..వారు డబ్బులను డ్రా చేసుకోవడం చకచకా సాగిపోయింది. ఇది కలా నిజమా అన్న రీతిలో ఏటేటా దీనిని కొనసాగిస్తున్నారు. రైతు సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వచ్చిన సీఎం కేసీఆర్.. దేశ వ్యవసాయరంగ చరిత్రలోనే పెను సంచలనమైన రైతుబంధు పథకాన్ని ప్రకటించారు. సాగుపెట్టుబడి కోసం రైతుకు నేరుగా ఎకరానికి రూ.4వేలు ఇస్తామని ప్రకటించగానే యావత్ దేశం దృష్టి ఇటువైపు మళ్ళింది. ఆ తరవాత దానిని 5వేలకు పెంచారు. దేశ రైతాంగం సంబరపడిపోతే.. కేంద్ర ప్రభుత్వం, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆశ్చర్యానికి లోనయ్యారు. ఇదెలా సాధ్యమంటూ తెలంగాణ వైపు దృష్టి సారించారు. సీఎం కేసీఆర్ చెప్పిన మాట ప్రకారం ఈ వానకాలం పెట్టుబడి కోసం ప్రతి రైతుకు సకాలంలో ఎకరాకు రూ.4వేల సాయం కచ్చితంగా అందనుందన్న భరోసా దక్కబోతోంది. కార్యక్రమాన్ని అంతా కృష్ణపర మాత్మ నడిపించినంత సులువుగా సాగించారు. మనకింత అన్నం పెడుతున్న అన్నదాత భుజం తడితే చాలు.. ఇంకా కష్టపడ తాడు.. కాయకష్టం చేసి కనీస మద్దతు దరకోసం చూస్తున్న రైతులకు పెట్టుబడి సాయం ఎంతోకొంత అందితే అంతకన్నా కావాల్సిందేముంది. ఇప్పుడదే జరుగుతోంది. రైతును వెన్నుతట్టి ముందుకు నడిపించే మహానాయకుడొకడు తెలంగాణలో కెసిఆర్ రూపంలో వచ్చాడని రైతులంతా మొక్కు కుంటున్నారు. రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధికోసం ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకుంటున్న నిర్ణయాలు పలు కీలక నిర్ణయాలు ఇప్పుడు ఇతరులకు ఆదర్శం కాబోతున్నాయి. రైతులే తమ పంటకు సరైన ధరను నిర్ణయించు కునేలా గ్రామ రైతుసంఘాల కలయికతో మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో రైతు సమాఖ్యల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టి రైతులకు భవిష్యత్‌పై భరోసా కల్పించింది. నా తెలంగాణ కోటి ఎకరాల మాగాణం కావాలన్న నినాదంతో ముందుకు సాగుతూ అనేక ప్రాజెక్టులకు రూపకల్పన చేసి, వాటిని శరవేగంగా ఓ వైపు పూర్తి చేయిస్తూనే ..మరో వైపు రైతుల కోసం చేపట్టిన రైతుబంధు పథకం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయేలా చేశారు. అందుకే ఎవరు కూడా దీనిని విమర్శించడానికి ఆస్కారం లేకుండా అమలు చేశారు. మాక్కూడా అమలు చేయాలని కౌలు రైతులు తదితరులు అడుగుతున్నారే తప్ప విమర్శించడం లేదు. రైతన్నలను ఏ విధంగా ఆదుకోవచ్చో ప్రపంచానికి తెలిపేలా చేస్తున్న కార్యక్రమాలు తెలంగాణ చరిత్రను కొత్తగా లిఖించారు. ఇప్పటికే మిషన్ కాతీయతో చెరువుల పునరుద్ధరణ అన్న మహాయజ్ఞం నడుస్తోంది. దీంతో ఎప్పుడూ లేని విధంగా వేలది చెరువులు మళ్లీ జలకళ సంతరించు కున్నాయి. మిషన్ భగీరథతో ఇంటింటికీ తాగునీరు రాబోతున్నది. ఇకపోతే నిరంతర విద్యుత్‌తో అటు ప్రజలను, ఇటు రైతులను ఆశ్చార్యానికి గురి చేశారు. అలాగే ప్రాజెక్టులను శరవేగంగా నడిపిస్తూ కృష్ణా, గోదావరి నదులను తెలంగాణ భూములకు చేరేలా చేస్తున్నారు. ఈ దశలో రైతులకు అండగా వారి వ్యవసాయంలో సాయం చేసే పథకం ఆవిష్కృతం కాబోతున్నది. తెలంగాణను కోటి ఎకరాల మాగాణంగా చూడాలన్న కల సాకారం దిశగా సీఎం కేసీఆర్ అనేక చర్యలు తీసుకుంటూ ముందుకుసాగుతున్న తీరు

అందరినీ అధ్యయనం చేసేలా చేస్తోంది. తొలుత మిషన్ కాకతీయ పథకంతో చెరువుల్లో పూడిక తీయించి భూగర్భ జలాల స్థిరీకరణపై దృష్టిపెట్టారు. బోర్లకింద ఎక్కువ సాగు భూమి ఉన్నందున రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్‌ను నిరంతరాయంగా అందిస్తున్నారు. సకాలంలో ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచుతున్నారు. యాంత్రీకరణకు పెద్దపీట వేస్తూ ఆధునిక వ్యవసాయం వైపు మళ్లించారు. రైతులకు సాంకేతిక అంశాల్లో అండగా ఉండేలా ప్రతి ఐదు వేల ఎకరాలకు ఒక ఏఈవోను నియమించారు. గోదాంల నిర్మాణం యుద్ధప్రాతిపదికన చేపట్టారు. వ్యవసాయ బడ్జెట్ కేటాయింపుల్లో వ్యవసాయ యాంత్రీకరణకు నిధులను ఏటా పెంచుతూ వస్తున్నారు. అడ్డగోలు ఎరువుల వినియోగాన్ని తగ్గించడంతో పాటు రైతు పొలానికి ఏ పోషకాలు ఎంత అవసరమో తెలియజేసే అత్యంత ముఖ్యమైన భూసార పరీక్ష కార్డుల పంపిణీపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. భూసార పరీక్షలు చేయించి రైతులకు భూసార పరీక్ష ఫలితాల కార్డులను అందజేసే కార్యక్రమం కొనసాగుతున్నది. రాష్ట్ర వ్యవసాయ రంగంలో స్వర్ణయుగానికి బాటలు తీస్తూ.. రైతుబాంధవుడు, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు మదిలో మెదిలిన అపూర్వ ఆలోచన ఆచరణరూపం దాల్చేలా చేయడంతో తెలంగాణ రైతు చరిత్రను లిఖించుకుంటోంది.

వ్యవసాయ అనుబంధ రంగాలకు పెరిగిన సబ్సిడీలు

గోడౌన్ల నిర్మణాలు.. యాంత్రిక వ్యవసాయానికి పెద్దపీట

రైతు సంక్షేమం లక్ష్యంగా వినూత్న కార్యక్రమాలు

కెసిఆర్ పథకాలపై నేతల ఆసక్తి

హైదరాబాద్,జూన్1(ఆర్ఎన్ఎ): నాలుగేళ్ల తెలంగాణ చరిత్రలో అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి రైతాంగాన్ని ఉన్నతస్థితికి తీసుకున్ని వెళ్లిన ఘనత సిఎం కెసిఆర్‌దే. ఉచిత నితరంతర విద్యుత్, మిషన్ కాకతీయతో చెరువుల పునరుద్ధరణ, పెట్టుబడి పథకం, ఎరువుల విత్తనాలు అందించడం వంటివన్నీ రైతులకు అండగా నిలిచేలా తీసుకున్న నిర్ణయాలే. ఇప్పుడు తెలంగాణలో కరెంట్ కోసమో..ఎరువుల కోసమో.. క్యూలు కట్టే దుస్థితి లేకుండా చేసిన ఘనత కూడా కెసిఆర్‌దే. రైతు అవసరాలు ఎరిగి.. ప్రణాళికాబద్ధంగా వ్యవసాయరంగాన్ని ముందుకు తీసుకెళుతున్నారు. అవస్థలపాలు చేసిన కరంటు కష్టాలు పూర్తిగా మటుమాయమయ్యాయి. సాగుకు ఏమాత్రం ఇబ్బందులు లేకుండా సాఫీగా సాగేలా ఒక్కటొక్కటిగా సాగునీటి ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తున్నాయి. ఓవైపు పెట్టుబడికి చేయూత, మరోవైపు గిట్టుబాటు ధర వచ్చేలా రైతుసంఘాల ఏర్పాటుతో దేశ వ్యవసాయరంగానికే తెలంగాణను ఆదర్శంగా నిలిపేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు. ఏండ్ల తరబడి బీళ్లయిన భూములను ఆకుపచ్చగా మార్చడంలో కేసీఆర్ అనుసరించిన వ్యూహాలు, అన్నదాతలకు అండగా నిలుస్తున్న తీరు ఆశ్చర్యం గొలుపుతున్నాయి. రైతుల్లో ఆనందోత్సాహాలు వ్యక్తమవుతున్నాయి. సాగునీరు.. సకాలంలో సబ్సిడీపై ఎరువులు, విత్తనాల సరఫరా, పండిన పంటను దాచుకునేందుకు సరిపడా గోదాంల నిర్మాణం.. పంటలు ఎండకుండా పచ్చని పైర్లు కండ్ల చూసేలా 24 గంటల ఉచిత కరంటు సరఫరా.. ఇలా రైతన్నకు అనేక విధాలుగా అండగా ఉంటూ వస్తున్నారు. స్వరాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత తెలంగాణ సర్కార్ వ్యవసాయరంగం కోసం తీసుకున్న చర్యలకు సర్వత్రా హర్షామోదాలు లభిస్తున్నాయి. సాగులో రైతులకు సలహాలు, సూచనలు అందించేలా క్షేత్రస్థాయిలో వ్యవసాయ, ఉద్యాన శాఖలను బలోపేతం చేసేలా ప్రభుత్వం భారీగా నియామకాలు చేపట్టింది. ప్రతి 5వేల ఎకరాలకు ఒక ఏఈవో ఉండేలా ఏఈవో పోస్టులను భర్తీ చేసింది. రైతు యూనిట్‌గా పంటల బీమా అమలు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేయడంతోపాటు కేంద్ర ప్రభుత్వానికి దీనిపై పలుమార్లు విజ్ఞప్తి చేసింది. తెలంగాణ రాష్ట్ర సూక్ష్మనీటి సేద్య పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం రాయితీ.. చిన్న, సన్నకారు రైతులకు 90శాతం సబ్సిడీ.. ఇతరులకు 80శాతం సబ్సిడీపై డ్రిప్ సదుపాయం కల్పిస్తున్నది. గతంలో ఈ పథకంలో గరిష్ఠంగా ఒక ఎకరాకు రూ.లక్ష మాత్రమే సబ్సిడీగా లభించేంది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ సబ్సిడీ మొత్తాన్ని గరిష్ఠంగా రూ.6లక్షలకు పెంచారు. కూరగాయల విత్తనాలకు ప్రభుత్వం 50 శాతం రాయితీ ఇస్తున్నది. క్రాప్ కాలనీలను గుర్తించి రాష్ట్రాన్ని పండ్లు, పూలు, కూరగాయల సాగులో స్వయంసమృద్ధి సాధించేలా ప్రణాళికలు రూపొందించింది. నల్లగొండలోని గంధవారిగూడెంలో బత్తాయి మార్కెట్ ప్రారంభానికి సిద్ధమైంది. నకిరేకల్‌లో నిమ్మ రైతులకోసం రూ.3.07కోట్లతో నిమ్మ మార్కెట్ మంజూరు చేశారు. పనులు పురోగతిలో ఉన్నాయి. పీఏపల్లి మండలం కొనమేకలవారి గూడెంలో దొండ ప్రత్యేక మార్కెట్ ఏర్పాటుకు రూ.60.30 లక్షలు మంజూరయ్యాయి. దేశంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే తెలంగాణలో వ్యవసాయం జూదంగా మారింది. ఏ పంట వేసినా ఫలితం కానరాని దుర్భర పరిస్థితులు దాపురించాయి. మార్కెట్ ధరలను చూసి ఆయా పంటలు వేసి రైతులు చేతులు కాల్చుకుంటున్నారు. ఇందుకు కంది,మిర్చి,ఉల్లి, పసుపు పండించిన రైతుల దీనగాథలే నిదర్శనం. నిజానికి దేశంలో రైతులకు ఎంత చేసినా తక్కువే. తమ చెమటోడ్చి మనకు అన్ని విధాలుగా భోజనం పెడుతున్న అన్నదాతకు అగ్రతాంబూలం ఇవ్వాలి. ఆ విధంగా ప్రభుత్వ విధానాలు ఉండాలి. పంటలు పండక ఆశలుడిగిన రైతులు చేసుకున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. ఇంచుమించుగా దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఇలాంటి దుర్భర పరిస్థితులే తాండవిస్తున్నాయి. అందుకే రైతులను ఆదుకునేందుకు ఏ చిన్న పని చేపట్టినా అది పెద్దగానే కనిపిస్తుంది. ఉచిత విద్యుత్, రుణమాఫీ లాంటి పథకాలు కూడా వారి జీవితాలను మార్చలేక పోతున్నాయి. ఈ దశలో తెలంగాణలో కోటి ఎకరాలకు సాగునీరు లక్ష్యంగా సిఎం కెసిఆర్ భగీరథ యత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగా అనేక ప్రాజెక్టులను చేపట్టారు. మిషన్ కాకతీయతో చెరువుల పునరుద్ధరణ చేపట్టారు. ఎందుకంటే రైతులు చితికి పోతున్న తరుణంలో వారికి ఏ రకమైన సాయం చేసినా అది నదిలో కొట్టుకుపోతున్న వారికి ఆసరాగా లభించిన గడ్డిపోచలాంటిది. ఏ రకంగా చేస్తే వారిని ఆదుకోగలమో సిఎం కెసిఆర్ మాత్రమే అర్థం చేసుకోగలరు. తెలంగాణలో రైతుల స్థితిగతులను మార్చటానికి ముఖ్యమంత్రి కేసీఆర్ అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి పంటరుణాలను మాఫీ చేసింది. సాగులో అత్యాధునిక పద్ధతులను ప్రోత్సహించ టానికి భారీ సబ్సిడీ మీద యంత్ర పరికరాలను అందజేస్తున్నది. నకిలీ విత్తన కంపెనీలపై ఉక్కుపాదం మోపుతున్నది. రైతులకు 9 గంటల స్థానంలో నిరంతరంగా కరెంటును సరఫరా చేస్తున్నది. నాలుగేండ్ల వ్యవధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు అనుక్షణం అండగా నిలుస్తూ తీసుకున్న నిర్ణయాలు అనేకం ఉన్నాయి.

పరిశుభ్రతను పాటిద్దాం..అభివృద్ధిని సాదిద్దాం

పెద్దపెల్లి, జూన్ 1 : టీఆర్ఎస్ పాలనలో పల్లెలన్నీ అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఈ మేరకు పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం రచ్చపల్లి గ్రామంలో పల్లె ప్రగతి –ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు పల్లెలు అభివృద్ధిలో ఎంతో వెనుకబడి పోయాయని అన్నారు. అభివృద్ధి అనేది ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండేదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణను సాధించి అధికారం చేపట్టాక సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టారన్నారు.

సీజనల్ వ్యాధులు అరికట్టడానికి ముందస్తుగా ప్రత్యేకంగా పల్లె ప్రగతి –పారిశుధ్య కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు కూడా సహకరించి తమ ఇళ్లను శుభ్రం ఉంచుకోవాలని, చెత్తా చెదారం బయట పడేయకుండా చెత్తను సేకరించే వాహనాల్లోనే వేయాలని మంత్రి ప్రజలకు సూచించారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఇంటిముందు నీటి నిలువ లేకుండా చూసుకోవాలన్నారు. అధికారులు పర్యవేక్షణ చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి సచించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా పంచాయతీ అధికారి సుదర్శన్ అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగ నియామకాల హామీపై వెనకడుగు

నిరుద్యోగులు కల నెరవేరలేదంటున్న సంఘాలు

హైదరాబాద్,జూన్1(ఆర్ఎన్ఎ): తెలంగాణలో ఉ

కేసీఆర్ కిట్‌తో గర్భిణీల జీవితాల్లో వెలుగు

తల్లీబిడ్డల సంక్షేమానికి చర్యలు
పేదింటి మహిళకు వరంగా మారిన పథకం
జిల్లాల్లో పెరిగిన ప్రసవాల సంఖ్య

వరంగల్,జూన్1(ఆర్ఎన్ఎ): ఆరోగ్య తెలంగాణను సాకారం చేసేందుకు ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న కెసిఆర్ కిట్ పథకం సత్ఫలితాలు ఇస్తోంది. తల్లీ,బిడ్డలా సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కె.సి.ఆర్. కిట్ పథకాన్ని అమలు చేస్తున్నది. ఈ పథకానికి జిల్లలో మంచి ఆదరణ లభిస్తున్నది. పట్టణ, గ్రామీణ అనే తేడా లేకుండా ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాల సంఖ్య ఎంతో పెరిగాయి. గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసవం వరకు మాతా, శిశు సంరక్షణ భాద్యతలు ప్రభుత్వం తీసుకోవడం పేద, బలహీన వర్గాల మహిళలకు ఎంతో భారం తప్పినట్లుగా మారింది. బాలింతల పౌష్టికాహారం లోప నివారణకు,ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంచేందుకు, తల్లి,బిడ్డలకు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించేందుకు ఈ పథకం దోహదం చేస్తున్నది. తల్లి బిడ్డలకు ఎలాంటి ప్రాణ హాని లేకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నారు. స్త్రీలు దారిద్ర్య రేఖకు దిగువ వున్న మహిళల పరిస్థితి దయనీయంగా ఉంటున్నది. పైగా ఈ సమయంలో ఉపాధి లేకపోవడంతో సంపాదనం లేక పౌష్టికాహారానికి దూరమవుతున్నారు. ఇది ప్రసవ సమయంలో ప్రసహానికి దారితీస్తుంది. పైగా ఇళ్ళ వద్ద ప్రసవాల వల్ల మాతా, శిశు మరణాలు సంభవిస్తున్నాయి. గర్భిణీలకు మరో జన్మగా మారుతోంది. ఈ దయనీయ పరిస్థితిని నివారించేందుకు ఆసుపత్రులను సమూలంగా సంస్కరించి సకల వసతులు కల్పించింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆధునీకరించి నిపుణులైన వైద్యులచే ప్రసవాలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది ప్రధాన ప్రసూతి ఆసుపత్రుల్లో సౌకర్యాలు మెరుగు పరిచి, అవసరమైన ఆధునిక పరికరాలు ఏర్పాటు చేసారు. గర్భిణులను ఆస్పత్రులకు చేర్చేందుకు ప్రత్యేక వాహనాలను 102 ను ఏర్పాటు చేసారు. గర్భిణిగా ఉన్నప్పుడు ఆసుపత్రిలో పరిక్షలకు తీసుకువచ్చేందుకు సైతం ఈ వాహనాలు వినియోగిస్తున్నారు. ఈ పథకం క్రింద ప్రత్యేక వాహనాలు సమకూర్చారు. 2017 జూన్ లో కెసిఆర్ కిట్ ప్రవేశపెట్టిన తర్వాత జిల్లాల్లో ప్రసవాల సంఖ్య భారీగా పెరిగి, బలహీన వర్గాల మహిళలు ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రాధాన్యత నిస్తున్నారు. గతంలో ప్రసవాలు జరగని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సైతం ప్రసవాలు జరుగుతున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన వారికి సిజేరియన్ ఆపరేషన్లు చేసేందుకు జిల్లా కలెక్టర్ల చొరవ తో నదుపాయాలూ కల్పించారు. దీంతోపాటే సాధారణ ప్రసవాలు సైతం గణనీయంగా పెరగడం విశేషం, మాతా, శిశు మరణాల రేటు తగ్గు ముఖం పడుతున్నాయి. వ్యాధి నిరోధక టీకాలు, విడతల వారిగా ఇచ్చే నగదు సహాయం అనుసధనం చేయడం వల్ల సకాలంలో పిల్లలకు టీకాలు వేయించే వారి సంఖ్య పెరిగింది. దీనివల్ల పిల్లలకు వచ్చే 9 రకాల ప్రాణాంతక వ్యాధుల నుంచి తగిన రక్షణ లభిస్తున్నది. ఈ పథకం క్రింద ప్రభుత్వమే గర్భిణిలకు ఆర్థిక తోడ్పాటు నందిస్తున్నది. స్త్రీ గర్భం దాల్చినప్పటి నుంచి శిశువు 9 నెలలూ వచ్చు వరకు ఈ పథకం క్రింద రూ.12 వేలు/రూ.13 వేలు ఆర్థిక సహాయం నగదు బదిలీ ద్వారా వారి బ్యాంకు ఖాతాలోకి నేరుగా అందజేస్తున్నారు. పథకం రెండు ప్రసవాలకు మాత్రమే పరిమితంగా ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మాత్రమే వర్తిస్తుంది. గర్భవతిగా ప్రభుత్వ ఆసుపత్రిలో నమోదు చేసుకొని రెండు వైద్య పరిక్షలు, ఇరాన్ ఫోలిక్ మాత్రలు, టిటి ఇంజెక్షన్ తీసుకున్న తర్వాత తొలి విడత రూ. 3000 అందజేస్తారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు తర్వాత రెండవ విడత ఆడ శిశువు జన్మిస్తే రూ. 5000, మగ శిశువు పుడితే రూ.4000 వేలు అందజేస్తారు. ఇందులో 90 శాతం మహిళలకు పేద, మధ్య తరగతి వర్గాలకు చెదిన వారు కావడం గమనార్హం. ఈ పథకం మహిళల్లో మానసిక ధైర్యాన్ని పెంపొందించింది. అందుకే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య రానున్న రోజుల్లో మరింత పెరుగుతాయనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

కోటి ఎకరాల మాగాణం లక్ష్యంగా ప్రాజెక్టులు

శరవేగంగా పూర్తి కావచ్చిన కాళేశ్వరం నిర్మాణాలు
కోనసీమను తలపించేలా నీటి పారకం

హైదరాబాద్,జూన్1(ఆర్ఎన్ఎ): కోటి ఎకరాల మాగాణమే ప్రధాన లక్ష్యంగా రూపొందించిన ప్రాజెక్టుల నిర్మాణం శరవేగంగా సాగుతున్న వేళ తెలంగాణ మరో కోనసీమ కావడానికి ఇంకెంతో దూరం లేదు. గలగలా పారే నీటితో పచ్చని పొలాలు తెలంగాణలో దర్శన మివ్వబోతున్నాయి. తెలంగాణ సర్కారు చిత్తశుద్ధి, ప్రధానంగా సీఎం కేసీఆర్ సంకల్పం, అలుపెరగని శ్రమ కళ్లకు కట్టినట్టు కనిపిస్తోంది. కాళేశ్వరం.. పాలమూరు-రంగారెడ్డి.. డిండి ఎత్తిపోతల..లోయర్ పెనుగంగ.. వంటి ప్రాజెక్టులు శరవేగంగా పూర్తి కావస్తున్నాయి. రాష్ట్రం ముఖచిత్రాన్ని మార్చే కాళేశ్వరం ఎత్తిపోతల పథకం పనుల్లో వేగం కనిపిస్తున్నది. ఆరేళ్ల ప్రస్థానంలో ఈ ప్రాజెక్టులన్నీ మైలురాళ్లుగానే చెప్పుకోవాలి. గోదావరి తల్లి సైతం ముచ్చటపడేలా రూపుదిద్దుకుంటున్న బరాజ్‌లు.. ఎప్పుడు గోదావరిజలాలు ఎత్తిపోయాలా అనే ఉత్సుకతతో సాగుతున్న పంపుహౌస్‌ల నిర్మాణంతో కాళేశ్వరం అనేక రికార్డులను సొంతం చేసుకుంది.రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలో పాలనాపరమైన ఇబ్బందులు, సాగునీటి ప్రాజెక్టులపరంగా సమైక్య పాలన నుంచి వారసత్వంగా వచ్చిన చిక్కులు.. కొన్ని నెలలపాటు సాగునీటిరంగం నెమ్మదిగా అడుగులు వేసింది. కానీ ఆ తర్వాత ఆన్‌గోయింగ్ ప్రాజెక్టుల పూర్తిపై ప్రత్యేక దృష్టిసారిస్తూనే, దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా చేపట్టనిరీతిలో సీఎం కేసీఆర్ ఒక ఇంజినీర్‌లా సాగునీటి ప్రాజెక్టులను రీడిజైనింగ్‌ను చేయించి ముందుకు సాగారు. దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువగా సాగునీటిరంగానికి పెద్దపీట వేసిన తెలంగాణ సర్కారు.. కోటి ఎకరాల మాగాణం కోసంచేస్తున్న భగీరథయత్నం యావత్తు భారతదేశాన్ని అబ్బుర పరుస్తున్నది. ప్రాజెక్టులంటే దశాబ్దాల తరబడి సాగేవనే విధానానికి చరమగీతం పాడి, నిర్మాణరంగంలో ప్రపంచ రికార్డులను తిరుగరాసేలా రేయింబవళ్లు భారీయంత్రాలతో జోరుగా సాగుతున్న పనులతో గొప్ప సాగునీటి విప్లవం దిశగా తెలంగాణ భూమిని పచ్చగా మార్చబోతున్నాయి. ప్రధానంగా ఈ వర్షాకాలం నుంచి బీడు భూముల్లో జలసిరులు కురవనున్నాయి.అన్ని ప్రాజెక్టుల్లో కాంక్రీట్, కాల్వలు, డిస్ట్రిబ్యూటరీల నిర్మాణంలోనూ జరుగుతున్న పనుల వేగాన్ని తెలంగాణ సమాజం ఇప్పటివరకు ఏనాడూ చూసి ఎరుగదు. అందుకే తెలంగాణ ప్రయోజనాలకు అనుగుణంగా సీఎం కేసీఆర్ రూపొందించిన రీడిజైనింగ్.. నెలల వ్యవధిలోనే క్షేత్రస్థాయిలో పనుల రూపంలోకి వచ్చింది. జెట్ స్పీడ్‌తో జరుగుతున్న పనులతో ఈ వర్షాకాలానికే ప్రాజెక్టుల నుంచి నీటిని ఎత్తిపోసే దశ రావడమనేది తెలంగాణ ప్రభుత్వ పట్టుదలకు నిదర్శనంగా చూడాలి.

పరిసరాల పరిశుభ్రత సామాజిక కార్యక్రమం -జిల్లా అదనపు కలెక్టర్

వేములవాడ, జూన్ 1 (నేటినిజం ప్రతినిధి):మురికి కాలువలలో పూడిక ఎప్పటికప్పుడు తీయాలని, రోడ్లపై చెత్త, పిచ్చిమొక్కలు లేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అదనపు కలెక్టర్ అంజయ్య మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం సిరిసిల్ల పట్టణంలోని 5,6,7,8,9 వ వార్డులలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ అంజయ్య ప్రారంభించారు అనంతరం అదనపు కలెక్టర్ తో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ వార్డుల్లో పాదయాత్ర నిర్వహించారు . మురుగు కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అంజయ్య మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతను సామాజిక కార్యక్రమంగా పట్టణ ప్రజలు భావించాలని కోరారు. రోడ్లపై పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం లేకుండా చూడాలని , మురుగు కాలువల్లో పూడిక ఎప్పటికప్పుడు తీయాలని మునిసిపల్ సిబ్బందిని ఆదేశించారు. వానకాలం ప్రారంభమైన నేపథ్యంలో దోమలు వృద్ధి చెంది సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున, మురుగు కాలువ లలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. ముందుగా14 వ ఆర్థిక సంఘం నిధులతో కొనుగోలు చేసిన బ్లేడ్ ట్రాక్టర్ ట్రాక్టర్ ను మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి ప్రారంభించా రు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య ,వైస్ చైర్మన్ మంచె?? శ్రీనివాస్ ,కౌన్సిలర్లు లింగం పల్లి సత్యనారాయణ ,చెన్నమనేని కీర్తి కమలాకరరావు ,భు? క్యా రెడ్డి నాయక్ ,గుండ్లపెల్లి రామనుజం , అరుణ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు .

వానరాల ఆకలి, దాహర్తి తీర్చిన కానిస్టేబుల్ రాజు

వేములవాడ, జూన్ 1 (నేటినిజం ప్రతినిధి):రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం పరిధి లోని అడవులలో కోతులు ఆహారం లేక ఇబ్బందులు పడుతున్నాయి అని తెలుసుకున్న వేములవాడ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రాజ కోతులకు పలు రకాల పండ్లను అందించి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కొరోనా మహమ్మారి కారణం గా వాసరాలకు తమ వంతుగా పండ్లు అందిస్తున్నాం అని, ఎవరైనా జంతు ప్రేమికులు ఉంటే తమ తో కలిసి మూగ జీవాల ఆకలి తీర్చవచ్చని అని కోరారు మరియు కోతుల దాహర్తి తీర్చుట కొరకు కుండీ లలో నీటిని నింపాము అని దీనికి సహకరించిన వీర్నవల్లి గ్రామ పంచాయతీ వారికి కృతజ్ఞతలు తెలిపారు

టి.ఎన్.ఎస్.ఎఫ్ ప్రధాన కార్యదర్శిగా మోతె రాజు నియామకం

వేములవాడ, జూన్ 1 (నేటినిజం ప్రతినిధి):అధ్యక్షుడు నారాచంద్రబాబు నాయుడు సూచన మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ రమణ ఆదేశాల మేరకు సోమవారం కరీంనగర్ పట్టణంలోని ఉమ్మడి జిల్లా పార్టీ కార్యాలయంలో కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి కరీంనగర్ పార్లమెంట్ తెలుగునాడు విద్యార్థి సమాఖ్య (టి,ఎన్,ఎస్,ఎఫ్) ప్రధాన కార్యదర్శి గా మోతె రాజును నియమిస్తూ నియామక పత్రం అందజేశారు .తన నియామకానికి సహకరించిన టి,ఎన్,ఎస్,ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్లవల్లి రవీందర్ , టి,ఎన్,ఎస్,ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు టేకుల శ్రావణ్ ,పార్లమెంట్ అధికార ప్రతినిధి పులి రాంబాబు గౌడ్ ,సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తీగల శేఖర్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై పోరాటం చేస్తూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తూ టి,ఎన్,ఎన్,ఎఫ్ పటిష్టతకు, పార్టీ బలోపేతానికి పాటు పడుతానని తెలిపారు.

ఏపీ సచివాలయంలో రెండు బ్లాకులు సీజ్

అమరావతి,జూన్ 1: అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో రెండు బ్లాకులను అధికారులు సీజ్ చేశారు. అందులో పనిచేస్తున్న ఓ అధికారికి కరోనా పాజిటివ్ రావడంతో రెండు బ్లాకులను మూసివేశారు. ఆ రెండు బ్లాకుల్లో పనిచేస్తున్న ఉద్యోగులను ఇంటి నుంచే పనిచేయాలని ప్రభుత్వం ఆదేశించింది. సచివాలయంలోని మొత్తం ఐదు బ్లాకులను శానిటైజ్ చేయనున్నారు. లాక్‌డౌన్‌తో హైదరాబాద్‌లో చిక్కుకుపోయిన ఏపీ సచివాలయ ఉద్యోగులను గత నెల 27న ప్రత్యేక బస్సుల్లో అమరావతికి తీసుకువచ్చారు. అయితే వారికి కరోనా పరీక్షలు నిర్వహించగా, ఓ ఉద్యోగికి పాజిటివ్ వచ్చింది. దీంతో అతనితోపాటు హైదరాబాద్ నుంచి వచ్చిన వారిని స్వీయ నిర్బంధంలో ఉండాలని అధికారులు సూచించారు.

ప్రయాణికులతో రైల్వేస్టేషన్ కళకళ

సికింద్రాబాద్ చేరుకున్న జనాలు

హైదరాబాద్,జూన్1(ఆర్ఎన్ఎ): సుదీర్ఘ విరామం తర్వాత సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ కళకళలాడింది. రైళ్లకు అనుమతులు ఇవ్వడంతో ప్రజలంతా కదిలారు. జనాలతో స్టేషన్ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. ప్రయాణికులతో సందడిగా మారింది. టికెట్లు బుక్ చేసుకున్నవారంతా తెల్లవారుజామే స్టేషన్‌కు చేరుకున్నారు. టెస్టులు చేసి లోనికి పంపించడంతో కిలోమీటర్ల కొద్ది జనాలు క్యూలైన్‌లో నిలబడ్డారు. గంటల కొద్దీ లైన్లో నిలబడడంతో పిల్లలు, స్త్రీలు నానా ఇబ్బందులు పడ్డారు. సికింద్రాబాద్, హైదరాబాద్ రైల్వేస్టేషన్ల నుంచి 9 రైళ్లు నడవనున్నాయి. తెలంగాణ ఎక్స్‌ప్రెస్ హైదరాబాద్ నుంచి ఢిల్లీకి బయల్దేరింది. టికెట్ ఉన్న వారిని మాత్రమే లోపలికి అనుమతించారు. అలాగే ప్రయాణికులకు మాస్కులు తప్పనిసరి చేశారు. ఇక ఆహారం, నీరు, బెడ్‌షీట్లు వెంట తెచ్చుకోవాలని సూచించారు. సికింద్రాబాద్-గుంటూరు గోల్కొండ ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్-న్యూఢిల్లీ తెలంగాణ ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్-విశాఖపట్నం గోదావరి ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్-ముంబై హుస్సేన్‌సాగర్ ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్-హౌరా ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్-దానాపూర్ దానాపూర్ ఎక్స్‌ప్రెస్, నిజామాబాద్-తిరుపతి రాయలసీమ ఎక్స్‌ప్రెస్ (వయా... సికింద్రాబాద్) రైళ్లు పట్టాలెక్కనున్నాయి. వీటితో పాటు సికింద్రాబాద్-నిజాముద్దీన్ దురంతో ఎక్స్‌ప్రెస్ (వారానికి రెండు సార్లు) కూడా ప్రారంభం కానుంది. అదే విధంగా ముంబై-భువనేశ్వర్ కోణార్క్ ఎక్స్‌ప్రెస్ (వయా.. సికింద్రాబాద్) రైలు కూడా ప్రయాణికుల కోసం అందుబాటులోకి రానుంది. రైలు బయలుదేరే సమయానికి కనీసం 90 నిమిషాలు ముందే స్టేషన్‌కు చేరుకోవాలి. ప్రయాణికులు తప్పనిసరిగా ఆరోగ్య సేతు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. స్క్రీనింగ్ సమయంలో కోవిడ్-19 లక్షణాలుంటే ప్రయాణాలకు అనుమతించరు. రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధ సమస్యలు, కేన్సర్‌తో బాధపడేవారు, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు, గర్భిణులు, 10ఏళ్ల లోపు పిల్లలు, 60ఏళ్లకు పైబడిన వృద్ధులు ప్రయాణం చేయవద్దని విజ్ఞప్తి చేశారు.

రైతువేదిక నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి ఎర్రబెల్లి

వరంగల్,జూన్1(ఆర్ఎన్ఎ): కాళేశ్వరం ప్రాజెక్టును మూడేళ్లలో కట్టిచూపించి.. గలగలా నీటిని పారిస్తున్న మంచి మనిషి, రైతు బాంధవుడు సిఎం కేసీఆర్ అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కొనియాడారు. సీఎం కేసీఆర్‌పై మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పొగడ్తల వర్షం కురిపించారు. నా రాజకీయ జీవితంలో ఎంతో మంది నాయకులను, ముఖ్యమంత్రులను చూశా, కానీ కేసీఆర్ లాంటి మహనీయుడ్ని నా జీవితంలో చూడలేదన్నారు. వరంగల్ రూరల్ జిల్లాలోని నడికుడ మండలం వరికోలులో మంత్రి ఎర్రబెల్లి పర్యటించారు. వానాకాలంలో సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా వరికోల్‌లో రైతు వేదిక నిర్మాణానికి ఎర్రబెల్లి భూమి పూజ చేశారు. సీఎం కేసీఆర్ సూచించిన విధంగా నియంత్రిత, నిర్ధారిత, లాభసాటి పంటలే చేస్తామని వరికోలు గ్రామ రైతులు ప్రతిజ్ఞ చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ దయాకర్, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీరాజ్ కమిషనర్ రఘునందన్‌రావు, ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ ,కలెక్టర్ హరిత తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నాడు కరెంట్, విత్తనాలు, ఎరువుల కోసం రోడ్లపై ధర్నాలు చేసేవారు, కానీ ఇప్పుడు వద్దంటే కరెంటు, నీళ్లు వస్తున్నాయన్నారు. వ్యవసాయం దండగ అన్న రోజులు పోయి వ్యవసాయం పండగ అన్న రోజులు వచ్చాయి. రైతుకు అండగా నిలిచేందుకు ప్రాజెక్టుల్లో నీళ్లు ఎత్తిపోస్తూ వేల కోట్ల రూపాయల కరెంట్ బిల్లులు ప్రభుత్వం చెల్లిస్తోంది. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను పండిద్దాం, మనకు మనం ఆర్థికంగా ఎదుగుదాం అన్నారు. సీఎం ఆశయానికి అండగా నిలిచి పంటలు వేయండి. వాటిని కొనే బాధ్యతను మేము తీసుకుంటాం అన్నారు.. సీఎం కేసీఆర్ ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు తగ్గించి రైతులకు రుణమాఫీ, రైతుబంధు డబ్బులు విడుదల చేశారని మంత్రి స్పష్టం చేశారు. అనంతరం పారిశుద్ధ్యంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

జీవితాబీమాతో రైతుల్లో ధీమా

పెట్టుబడి సాయంతో దేశానికి ఆదర్శం
రైతు సంక్షేమం దిశగా అనేక పథకాలు
ఆరేళ్లలో అద్భుత ప్రగతిని సాధించామన్న నిరంజన్ రెడ్డి

మహబూబ్‌నగర్,జూన్1(ఆర్ఎన్ఎ): రైతులకు జీవితబీమా పథకం అన్నది ఓ గొప్ప ఆలోచన అని దానిని అమలు చేయడంతో ఆదర్వంగా నిలిచామని వ్యవసాయశృాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు.ఇప్పటికే అనేక రైతు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తరుణంలో ఈ పథకం గొప్ప వరంగా భావించాలి. అనేక ఆశలు, ఆశయాలతో, అమరుల త్యాగాలతో పురుడుపోసుకున్న తెలంగాణను అభివృద్ధిఖ ంలో తీసుకెళ్లేందుకు కెసిఆర్ నాయకత్వ ంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తు న్నతీరు ఇప్పుడు దేశానికి దిక్సూచి అన్నారు. చేపట్టిన ఆనేక కార్యక్రమాల్లో రైతాంగ సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయాలే విప్లవాత్మకంగా నిలుస్తున్నాయన్నారు. రైతులు ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా వ్యవసాయం చేసుకుని బంగారు పంటలు పండించేలా రైతులకు సకల హంగులు సమకూరుస్తున్న తీరు దేశవ్యాప్తంగా ఆకర్శితమవుతోంది. వ్యవసాయరంగం అభివృద్ధి కోసం రైతుబంధు పథకం ప్రారంభించి ఎకరానికి ఐదువేలు పెట్టుబడి సాయం అందించడంతోపాటురైతుబీమా పథకాన్ని అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. తెలంగాణలో రైతులకు, ప్రజలకు నమ్మకం భరోసా కల్పించడంలో సీఎం కేసీఆర్ విజయం సాధించారనే చెప్పాలి. టీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఇతర రాష్ట్రాలను ఆకర్షిస్తున్నాయని అన్నారు. కేసీఆర్ తీసుకున్న ప్రతి పథకం ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నదని, త్వరలోనే జాతీయస్థాయిలో అన్ని పార్టీలకు ఇవే మ్యానిఫెస్టోలు కానున్నాయని తెలిపారు. కరువులేని రాష్ట్రంగా మార్చేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టారని తెలిపారు. అనేకానేక కార్యక్రమాలు చేపట్టి ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపదించిన గులాబీనేత కెసిఆర్ తిరుగులేని నేతగా నిలిచారని అన్నారు. ప్రభుత్వం పరిపాలనా సౌలభ్యం కోసం చేపట్టిన జిల్లాల పునర్విభజన, పింఛన్లు-జీవనభృతి, మైనారిటీ సంక్షేమం, మౌలికవసతుల కల్పన, రైతుబంధు, రైతుబీమా, ప్రాజెక్టుల నిర్మాణం, విద్యావైద్యం తదతర పథకాలు చిరస్తాయిగా నిలుస్తాయని అన్నారు. వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులు, వికలాంగులు ఇలా అందరికీ పింఛన్ అందిస్తున్న తీరును అన్ని వర్గాలు అనుభవిస్తున్నాయని అన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాల అధ్యయనం కోసం ఇక్కడికి వివిధ రాష్ట్రాల అధికారులు వస్తున్నారంటే అవి ఎంతగా ప్రాచుర్యం పొందాయో చెప్పక్కరలేదు. ఇంటింటికి మంచినీళ్లు ఇవ్వకుంటే ఓట్లడగనని చెప్పిన నేతగా ఇప్పటికే కెసిఆర్ చరిత్ర సృష్టించారు. ఈ మేరకు మిషన్ భగీరథ పనులు శరవేగంగా సాగుతున్నాయి. అనుకున్న మేరకు ఈ యేడాది చివరికల్లా మంచినీటి నల్లాలు ఇళ్లలోకి రానున్నాయి. సుపరిపాలన దిశగా సుస్థిర పాలన అందించటం క్లిష్టమైనదే కాకుండా కష్టసాధ్యమైనది కూడా. రాష్ట్ర ఏర్పాటుకు పోరాడడం ఒక ఎత్తయితే, సుస్థిరాభివృద్ధికి సుపరిపాలన ఎంతో అవసరం. ఆ దిశగా వేస్తున్న అడుగులు సహజంగానే ఇతరులకు పెద్దగా కనిపించకపోవచ్చని నిరంజన్ రెడ్డి అన్నారు.

సీజనల్ వ్యాధులు రాకుండా చూసుకోవాలి

పారిశుద్య కార్యక్రమాల్లో మంత్రి సత్యవతి

మహబూబాబాద్,జూన్1(ఆర్ఎన్ఎ): రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు ప్రభుత్వం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం ప్రారంభించిందని గిరిజన సంక్షేమ సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. కరోనా వల్ల దేశమంతా అతలాకుతలం అవుతున్నది. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు భౌతిక దూరం పాటించి కరోనాను తరిమి కొట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్, గార్లలో గిరిజన సంక్షేమ సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోతు కవిత, జడ్పీ చైర్ పర్సన్ కుమారి ఆంగోతు బిందు, కలెక్టర్ గౌతమ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా ప్రభుత్వం ఇచ్చే నీళ్లు మినరల్ వాటర్ కంటే స్వచ్ఛమైన నీళ్లన్నారు. గతంలో ట్యాంక్ లు కడుక్కోకపోయినా ఇప్పుడు వారానికి ఒకసారి కచ్చితంగా శుభ్రం చేసుకోవాలన్నారు. తాగు నీటికి ఎలాంటి సమస్య ఉండబోదని ప్రతి ఇంటికి తాగి నీరు వచ్చేలా కలెక్టర్ చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సి.హెచ్.సీకి తరలించి త్వరలో ప్రారంభిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రానున్న సీజన్లో గార్ల మండలంలో డెంగీ, ఇతర సీజనల్ వ్యాధులతో ఏ ఒక్కరి ప్రాణాలు పోకుండా చూస్తాం. జిల్లాలోనే గార్ల మండలనికి స్పెషల్ టీమ్ పంపించి మంచి వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. అనంతరం హాస్పిటల్ ను సందర్శించి అక్కడి పరిస్థితులు పర్యవేక్షించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు.

మియావాకి పద్ధతిలో చిట్టడవుల పెంపకంపై

-పోలీస్‌శాఖ రూపొందించిన షార్ట్‌ఫిల్మ్(లఘుచిత్రం) విడుదల

కరీంనగర్, జూన్ 1:జపాన్‌కు చెందిన వృక్షశాస్త్రవేత్త తక్కువ విస్తీర్ణంలో చిట్టడవుల పెంపకాన్ని ఆదర్శంగా తీసుకుని కరీంనగర్ పోలీసులు చిట్టడవుల పెంపకంలో సఫలీకృతం అయ్యారు. ఈనేపథ్యంలో పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు చిట్టవుల పెంపకం పై ప్రత్యేకంగా రూపొందించిన షార్ట్‌ఫిల్మ్(లఘుచిత్రం)ను సోమవారం నాడు పోలీస్ కమిషనర్ విడుదల చేశారు.

పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు కరీంనగర్ ట్రాఫిక్ విభాగానికి చెందిన కానిస్టేబుల్ యాస్పాద సూర్య 2:51నిమిషాల నిడివితో ఈ చిత్రాన్ని రూపొందించారు. తొలుత కరీంనగర్‌లోని టూటౌన్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఖాళీగా ఉన్న ప్రాంతంలో 2019 సెప్టెంబర్ 19న 02వేల మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆతర్వాత కరీంనగర్‌లోని సిటి పోలీసు శిక్షణ కేంద్రం(సిపిటిసి)లో ఈ సంవత్సరం ఫిబ్రవరి 03న ఒక ఎకరం విస్తీర్ణంలో 12,500 మొక్కలను నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర పౌరసరఫరాలు, బిసి సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం విదితమే.

చిట్టడవులు పెంపకంలో భాగంగా మొక్కలు నాటడం ప్రారంభించిన నాటినుండి ఇప్పుడు చిట్టడవులను నిలయంగా మారిన వివిధ దశల్లోని అంశాలు, ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వశాఖలకు చెందిన అధికారులు పైన పేర్కొన్న ప్రాంతాలను సందర్శిచ సందర్భాలలోని వివిధ రకాల ఫోటోలు, వీడియోలు, అందులో ప్రధానంగా డ్రోన్ కెమెరాల ద్వారా ఈచిత్రీకరణ పూర్తిచేశారు. **"మహర్షి"** సినిమాలోని "పదరపదరా" అంటూ ప్లేబ్యాక్ పాటతో ఈషార్ట్‌ఫిల